మంగళవారం , తెలంగాణ
3 ఫిబ్రవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 2 (నినాదం)** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం నర్సింగాయపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం ఏర్పాటు చేయనున్న ప్రతి టేబుల్ వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ సిబ్బందికి, ఏజెంట్లకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఒక అభ్యర్థికి ఒక ఏజెంట్ చొప్పున ఐడి కార్డులు జారీ చేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద, లెక్కింపు కేంద్రం పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఇతర ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.



## నర్సంపేట మున్సిపాలిటీకి పన్నుల రూపంలో రూ.21 లక్షలు వసూలు

**నర్సంపేట ఫిబ్రవరి2 ( నినాదం) :** నర్సంపేట మున్సిపాలిటీకి పన్నుల రూపంలో రూ.21 లక్షల పైచిలుకు డబ్బులు చెల్లించారు. మున్సిపల్ కౌన్సిలర్ గా బరిలో నిలిచేందుకు ఏండ్లుగా పెండింగ్ ఉన్న మొండి బకాయిల చెల్లింపులు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఏడాదికి ఓసారి చెల్లించాల్సిన బకాయిలను కట్టకుండా ఉన్న వాళ్ళు ఎన్నికల నేపథ్యంలో కట్టాల్సి రావడంతో మున్సిపాలిటీకి భారీగా ఆదాయం సమకూరినట్లైంది. ఇందులో గత ఏడేళ్లుగా కట్టకుండా ఉన్న బకాయిలతో పాటుగా ఏడాది, రెండేళ్లుగా కట్టకుండా ఉన్న బకాయిలు సైతం వసూలు అయినట్లు అధికారులు స్పష్టం చేశారు. 420 ఇండ్ల నుండి హౌస్ టాక్స్ వసూలు అయినట్లు తెలుస్తోంది. దాదాపు రూ.13 లక్షలు చెల్లించారు. ట్రేడ్ లైసెన్స్ ద్వారా రూ.58వేలు



కాగా వాటర్, షాపు రెంట్స్ ద్వారా రూ.8 లక్షలు అయినట్లు సమాచారం.నర్సంపేట మున్సిపాలిటీలో ఉన్న 30 వార్డులకు గాను మొత్తం 291 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీరిని బలపరచిన వాళ్ళతో కలిపి మొత్తం 873 మంది పన్నులు చెల్లించినట్లు తెలుస్తోంది. వసూలైన పన్నుల్లో హౌస్ టాక్స్ నుంచి అత్యధికంగా ఒకరు రూ.37 వేలు చెల్లించారు. రూమ్ రెంట్స్ ద్వారా రూ.1.50వేలు, వాటర్ పన్ను ద్వారా రూ.14400 చెల్లించినట్లు సమాచారం. మున్సిపల్ సిబ్బంది పన్నుల వసూలు కోసం ఆటో ద్వారా పట్టణ వ్యాప్తంగా మైకులతో పన్నులు చెల్లించాలని రోజుల తరబడి తిరుగుతున్న సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఎన్నికల పుణ్యాన అయినా మొండి బకాయిలు వసూలు కావడంతో మున్సిపల్ అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బాధ్యత గల నాయకులే ఏండ్లుగా పన్నుల చెల్లింపులు చేయకపోవడం పట్ల పట్టణ వ్యాప్తంగా చర్చ మాత్రం నడుస్తుంది.

## సిర్పూర్‌లో గులాబి పార్టీకి ఎదురుదెబ్బ కాంగ్రెస్‌లో చేరిన లెండుగురే శ్యామ్‌రావు



**కాగజ్‌నగర్ ఫిబ్రవరి2 (నినాదం):** సిర్పూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అనుచరుడు, నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు తన అనుచరులతో కలిసి నేడు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్సీ దండే విఠల్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో బహుజనులకు సరైన గుర్తింపు లేదని అందుకే పార్టీని వీడుతున్నట్లు శ్యామ్‌రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందని ఎమ్మెల్సీ దండే విఠల్ పేర్కొన్నారు. ఈ చేరికతో సిర్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో పాలవరం విద్యార్థుల ప్రతిభ



**కోదాడ, ఫిబ్రవరి 2(నినాదం):** సూర్యా పేట లో నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్టు లో తెలుగు మీడియం లో అనంత గిరి మండలం పాలవరం హైస్కూల్ విద్యార్థులు టీ ఈశ్వర్ ప్రథమ బహుమతి,93 మార్కులు ,నరేందర్ ద్వితీయ బహుమతి 92మార్కులు, మౌనిక తృతీయ బహుమతి, 74 మార్కులు సాధించారు. కాగా గత ఏడాది కూడా ఈ పాఠశాల విద్యార్థులు జిల్లా రాష్ట్ర స్థాయి లో ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హం.ఈ సందర్భంగా విజేతలను, సోషల్ ఉపాధ్యాయుడు వీరా రెడ్డి లను పాఠశాల హెచ్‌ఎం ఎం వెంకటయ్య,ఉపాధ్యాయులు అభినందించారు.

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి అర కొర నిధులతో అన్యాయం

**టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, టి వెంగళరావు.**



**పాలేరు ఫిబ్రవరి 02( నినాదం):** ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్లో విద్యారం గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని టీ.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు అన్నారు. సోమ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు...కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటా యింపులు తగిన మొత్తంలో జరగడం లేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు ఇది మొత్తం బడ్జెట్లో కేవలం 2.6 శాతం మాత్రమే. ఎన్ని ప్రసంగాలు చేసిన క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేటువంటి పిల్లలకు గుణాత్మకమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఈ నిధులు ఏమాత్రం సరిపోవు. పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా అందని ద్రాక్షా గానే మిగిలిపోతుంది.విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం వలన విద్యారంగానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది. ఊదరగొట్టే ప్రసంగాలు ఇస్తున్న పాలకులు, విద్యారంగం పట్ల బడ్జెట్లో సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ పట్ల ప్రసంగాలు ఎన్ని చేసినా పేదలకు విద్య అందడం చాలా కష్టం. గత సంవత్సరము కేటా యింపు2.6 కంటే ఈ సారి ఏమాత్రం పెరుగుదల లేకపోవడం గమనార్హం . ప్రపంచంలో వస్తున్నటువంటి మార్పులకు ,శాస్త్రీయ, సాంకేతిక, విద్యను బలోపేతం చేయడంలో ఇలాంటి విద్యారంగ బడ్జెట్ దీనికి సరిపోనిది. ఇప్పటికైనా పాలకులు బడ్జెట్లో విద్యకు మరింత నిధులు కేటాయింపులు జరగాలని తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగళరావు పేర్కొన్నారు.

## తీరని నగరపు జీవి శోకం

రాతిరి ఎన్నెల భాంగు తాగిన లోకం కదలకుండా ఉంటే
గూళ్లలో నుండి వస్తున్న ఊపిరి ఎగపోత శబ్దాలు
లోకమింకా బతికే ఉందని చెబుతున్నాయి

ఏలికలకు
నగరంలో తెల్లార్లు తీరొక్క బండ్లు చేసే తీరుతీరు అసంబద్ధపు సప్పుల్లకన్నా
రాతిరి నిశ్శబ్దంలో ఆకలితో అరిచే ఏ కుక్కల అరుపులో
మురికి కాలువల పక్కన , ఫుట్ పాతుల మీద దొర్లే
అభాగ్యుల ఆకలి కడుపులు చేసే రోధలే మహా ఇబ్బంది కలిగిస్తాయి

నగరం అవతలి గోదాము దగ్గర భయం భయంగా తిరిగే పందికొక్కుల చూసి
మీరే నయం కడుపు నింపుకోడానికే చీకటేలా దొంగచాటుగొస్తారు
మమ్ముల ఏలేటోళ్ళు మాత్రం ఎదేచ్చగా పట్టపగలే దోస్తారు అనీ
లోలోపలే గునుగుతున్నాడు గోదాముకు కాపలున్న వాచ్మేన్
బయటకి వినబడితే తన డొక్కెండుతుందనే భయంతో

గోదాము చివరన చీకటి డేరా కిందా చేరిన పడుసు జంట
నాలుగు పెదాలను మెలికేసుకుని
రెండు ముక్కులతో ఒకే ఊపిరి తీసుకుందామనుకుంటే
పక్కనే వచ్చి కీచకిచా చప్పుడు చేస్తూ ఇబ్బంది పెట్టే ఎలుకలు
విసుగ్గా ముసుగు తీసి బయటకొచ్చిన జంటకు తోడుగా
నగరం ఏ మూలనుండో ఏ ఆకలిదో తెలియని కుక్క తీస్తున్న శోక రాగం

మన బతుక్కి ఆ కుక్కలా తుర్తిగా అరిచే వీలు కూడా లేదాయె
తెల్లార్లు చూసిన అన్యాయాలను మరిసిపోడానికే
రాతిరి సౌలతి కనిపెట్టి మనుసులకు బతుకాస పెట్టారనుకుంటే
తు.. మన బతుక్కు ఏ ఆకలి సరిగ్గా తీర్చుకునే దారి లేదు తు...
తు తు తూ అంటూ ఉమ్మిన వారి ఉమ్మే ఆకాశంలో మెరిసే సుక్కలు

గుడిసె నుండి చిరాగ్గా బయటకొచ్చిన వారిద్దరిప్పుడూ
రాజు సుఖం కోసమే కదిలి అరిగే బండిరుసు గిర్రల్లా నిలబడ్డారు
సూర్యుణ్ణి ఎక్కించుకుని లోకాన్ని ఎట్టికి ఎలుగు మయం చేయడానికి

**దిలీప్.వి,జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా, మానవ హక్కుల వేదిక, సెల్:8464030808**

## సాగేగుణం గల టంగ్‌స్టన్ ఆవిష్కర్త విలియం డి.కూలిడ్జ్


### నేడు డి.కూలిడ్జ్ వర్ధంతి

విలియం డి.కూలిడ్జ్ ( అక్టోబరు 23 1873 - ఫిబ్రవరి 3 1975 లో10 అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త. సాగే గుణం కలిగిన టంగ్‌స్టన్ ఆవిష్కర్త. ఆయన ఎక్స్-కిరణం యంత్రాలపై అనేక ప్రయోగాలు చేశారు. ఆయన జనరల్ ఎలక్ట్రిక్ రీసెర్చ్ లాబొరేటరీకి డైరక్టర్ గా పనిచేశారు, కార్పొరేషన్ కు ఉపాధ్యక్షునిగా కూడా ఉన్నారు. ఆయన “సాగేగుణం గల టంగ్‌స్టన్”ను అభివృద్ధి చేయడంలో ప్రసిద్ధి పొందారు. ఈ టంగ్‌స్టన్ విద్యుత్ బల్బులలో ముఖమైన భాగం.

కూలిడ్జ్ మసాచుసెట్స్ యందలి హడ్సన్ సమీపంలోని ప్రదేశంలో జన్మించారు. ఆయన 1891 నుండి 1896 లో మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీ×ఒ) లో చేరే వరకు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివారు. లాబొరేటరీ అసిస్టెంట్ గా పనిచేసిన సంవత్సరం తరువాత ఆయన జర్మనీలో ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్లారు. అక్కడ డాక్టరేట్లను పొందారు. ఆయన 1899 నుండి 1905 వరకు ఎం.ఐ.టి వద్ద రసాయన శాస్త్ర విభాగంలో గల ఆర్థర్ ఎ నోయ్స్ వద్ద రీసెర్చ్ అసిస్టెంట్ గా పని చేశారు.

సాగే గుణం గల టంగ్‌స్టన్

కూలిడ్జ్ 1905 లో కొత్త పరిశోధనా ప్రయోగ శాలలో జనరల్ ఎలక్ట్రిక్స్ సంస్థ వద్ద పరిశోధకునిగా పని చేయుటకు వెళ్లారు. అక్కడ ఆయన అనేక ప్రయోగాలను నిర్వహించారు. ఆయన పరిశోధన విద్యుత్ బల్బులలో ఫిలమెంటుగా ఉపయోగించే





లోహంగా “టంగ్‌స్టన్” ఉపయోగించుటకు దోహద పడింది. ఆయన టంగ్‌స్టన్ లో సాగేగుణం గలదానిని అభివృద్ధి చేసారు. ఈ పరిశోధన ఫలితంగా విద్యుత్ బల్బులోని ఫిలమెంటును సులువుగా తీగలుగా మలచవచ్చు. దానిని టంగ్‌స్టన్ ఆక్సైడు ద్వారా శుద్ధి చేయవచ్చు. 1911 మొదట్లో “జనరల్ ఎలక్ట్రిక్” ఈ క్రొత్త రకం ఫిలమెంట్ తో బల్బులను మార్కెట్ లో విడుదల చేసింది. దీని ఫలితంగా ఆ సంస్థకు ముఖమైన అదాయ వనరుగా ఈ బల్బుల అమ్మకం దోహద పడింది. ఆయన 1913 లో ఆయన క్రొత్త ఆవిష్కరణకు పేటెంట్ (ఖూచ1,082,933) కొరకు దరఖాస్తు చేసి పొందారు. అదే విధంగా 1928 లో యు.ఎస్. లోని కోర్టు తాను తయారుచేసిన 1913 లోని పేటెంట్ విలువైన ఆవిష్కరణగా గుర్తించింది.

కిరణ నాళం అభివృద్ధి

1913 లో ఆయన కూలిడ్జ్ నాళాన్ని ఆవిష్కరణ చేసారు. అభివృద్ధి చెందిన కాథోడుతో కూడిన ఎక్స్-కిరణ నాళం అనేక ఎక్స్ - కిరణ యంత్రాలలో ఉపయోగించడం వలన శరీరంలో చాలా అంతర భాగాలలో ఉన్న కాన్సర్ కణతులను కూడా కచ్చితంగా గుర్తించుటకు తోడ్పడింది. ఈ కూలిడ్జ్ నాళంలో టంగ్‌స్టన్ను ఫిలమెంట్ గా ఉపయోగిస్తారు. ఇలా ఉపయోగించుట వైద్యరంగం లోని రేడియాలజీ విభాగంలో ప్రముఖ అభివృద్ధికి దోహద పడింది. ఈ నాళం సంబంధిత ప్రాథమిక డిసైన్ ను ప్రస్తుతం కూడా ఉపయోగిస్తున్నారు. ఆయన మొట్ట మొదటి భ్రమణం చేసే ఆనోడు ఎక్స్-కిరణ నాళాన్ని ఆవిష్కరణ చేశారు. ఆయన 1913 లో యు.ఎస్. పేటెంట్ కోసం దరఖాస్తు చేసి 1916 లో పొందారు.

1914 లో అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఆయనను రమ్‌ఫోర్డ్ ప్రైజ్ తో సత్కరించింది.
1927 లో అమెరికన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ ఎడిసన్ మెడల్ ను పొందారు. ఈ మెడల్ ఆయన ప్రకాశించే విద్యుత్ కాంతి, ఎక్స్-కిరణాలు కళ సేవల” కు పొందారు.
1926 లో హోవార్డ్ ఎన్. పోట్స్ మెడల్, 1927 లో లూయిస్ ఇ.లెవీ మెడల్1939 లో ఫారడే మెడల్, 1944 లో ఫ్రాంక్లిన్ మెడల్ ,
1975 లో నేషనల్ ఇన్వెంటర్స్ హాల్ ఆఫ్ ఫేమ్ కు ఎంపిక కాబడినారు. ఈ ఎంపిక ఆయన తన 101 వ సంవత్సరంలో మరణించుటకు కొన్ని రోజుల ముందుగా న్యూయార్క్ లోని షెనెక్టడీలో పొందారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
**9440595494**

## చౌటుప్పల్ మున్సిపాలిటీ అభ్యర్థులను ప్రకటించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు, ఫిబ్రవరి 2 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మున్సిపాలిటీ లో, ఈనెల 11 వ తారీఖున జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న 20 వార్డుల అభ్యర్థులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ప్రకటించినట్లు చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. చౌటుప్పల్ మరియు నారాయణపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, అభ్యర్థుల వివరాలు తెలిపారు.:1వ వార్డు అభ్యర్థి. కోసనం రాకేష్ రెడ్డి, (ఓసీ, రెడ్డి)2వ వార్డు అభ్యర్థి. సుర్వి మంజుల నర్సింహా గౌడ్ (బీసీ,గౌడ్),3వ వార్డు అభ్యర్థి:- పల్లె లావణ్య సురేందర్ రెడ్డి ( ఓసీ” రెడ్డి) 4వ వార్డు అభ్యర్థి: ఇప్ప వెంకటేష్ (ఎస్సీ మాదిగ),5వ వార్డు అభ్యర్థి: కొండూరి ధర్మేందర్(బీసీ గౌడ్)6వ వార్డు అభ్యర్థి:రావుల వసంత స్వామి (బీసీ, రజక)7వ వార్డు అభ్యర్థి: కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ( ఓసీ, రెడ్డి) 8వ వార్డు అభ్యర్థి: బద్రి గాలయ్య (ఎస్సీ మాదిగ) 9వ వార్డు అభ్యర్థి: మొగుదాల పావని( బీసీ గౌడ్ )10వ వార్డు అభ్యర్థి: దేప రమ్య రాజు (బీసీ, ముదిరాజ్) 11వ వార్డు అభ్యర్థి: గోశిక వినయ్ కుమార్( బీసీ ,పద్మశాలి)12వ వార్డు అభ్యర్థి: పాక చిరంజీవి (బీసీ, యాదవ్)13వ వార్డు అభ్యర్థి: బత్తుల వాణి విప్లవ్ (బీసీ గౌడ్)14వ వార్డు అభ్యర్థి: ఊడుగు జ్యోతి రమేష్ (బీసీ గౌడ్)15వ వార్డు అభ్యర్థి: అంతటి విజయలక్ష్మి బాలరాజు (బీసీ, గౌడ్)16వ వార్డు అభ్యర్థి: వెన్ రెడ్డి సంధ్య రాజు (బీసీ మున్నూరు కాపు)17వ వార్డు అభ్యర్థి: పస్తం మల్లమ్మ గంగరాములు( ఎస్సీ, బుడగ జంగాలు)18వ వార్డు అభ్యర్థి: గుగులోతు అరుణ శంకర్ నాయక్ (ఎస్టీ ,బంజారా)19వ వార్డు అభ్యర్థి: పిల్లలమర్రి మధుసూదన్ (పద్మశాలి, బీసీ)20వ వార్డు అభ్యర్థి మహమ్మద్ హాన్ను (ముస్లిం మైనార్టీ) అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ భారీ మెజారిటీతో గెలిచి చౌటుప్పల్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి గిఫ్టుగా ఇవ్వాలని సూచించారు.

## మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర ..



**కోదాడ, ఫిబ్రవరి 2(నినాదం):** కోదాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు హాజరై మాట్లాడుతూ..ఏ పుస్తకాలు జీవితాలను మారుస్తాయి, కనుక విద్యార్థి దశ నుంచే విద్యార్థులు విజ్ఞాన సంబంధమైన పుస్తకాలు కథలు పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానవంతులు అవుతారని అన్నారు. మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర చైర్మన్ మాట్లాడుతూ తమ తెలివిని పెంపొందించుకోవడానికి రోజు ఓ పిరియడ్ బడిలో ఇతర పుస్తకాలను చదవడం అడిగి తెలుసుకోవడం దాని ద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలని జీవితంలో ఎదుగుదలకు ఉపయోగపడేటువంటి అవకాశం ఉంటుంది గనక పాఠశాలలో కూడా గ్రంథాలయంలో ఒక పీరియడ్ పుస్తకాలు చదవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గా ఉన్న రాయపూడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ... ఈ గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర హైదరాబాద్ నుంచి అమరావతి వరకు కొనసాగుతుందని అలాగే జయహో అనే పుస్తకావిష్కరణ కూడా చేయుట జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంఈఓ సలీం షరీఫ ,,పందిరి నాగిరెడ్డి, ముత్తవరపు రామారావు, రవికుమార్, విజయ, రాము, రామ నరసయ్య, గంధం బంగారు, కృష్ణమూర్తి జగన్మోహన్, బడుగుల సైదులు, సేకు శ్రీనివాసరావు, జి ఎల్ ఎన్ రెడ్డి, ఉపాధ్యాయులు మార్కండేయులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి: సర్పంచ్ ఆరేళ్ల నవ్య సురేందర్ రెడ్డి..



**కోదాడ, ఫిబ్రవరి 2(నినాదం):** గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని లక్కవరం సర్పంచ్ ఆరేళ్ల నవ్య సురేందర్ రెడ్డి అన్నారు. రాబోతున్న వేసవికాలం దృష్ట్యా గ్రామంలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకును బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయించారు. నీటి సమస్య తలెత్తకుండా పరిష్కరిస్తున్నా మని తెలిపారు. అందులో భాగంగానే నీటి పైపులైన్లు మరమ్మత్తులు ,నూతన పైప్ లైన్ లు ఏర్పాట్లను చేపడుతున్నామన్నారు. ప్రణాళిక బద్ధంగా గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

## బీజేపీ విజయంతోటే ఎదులాపురం.. మున్సిపాలిటీ అభివృద్ధి

### పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్..

**పాలేరు ఫిబ్రవరి 02( నినాదం):** నూతనంగా ఏర్పడిన ఎదులాపురం మున్సిపాలిటీ గత పది సంవత్సరాలుగా పాలకవర్గం లేకుండా ఇక్కడ ప్రజాప్రతినిధులు లేకుండా అభివృద్ధి జరగకుండా అడ్డుకున్న గత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు అయినా కూడా ఈ ప్రాంతం నుంచి గెలిచి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యం వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటికీ ఏదులాపురం మున్సిపాలిటీని పట్టించుకున్న దాఖలాలు లేవు ఎన్నికలు వస్తున్న సందర్భంగా హడావుడిగా శంకుస్థాపనలు చేసి ప్రజలను మభ్యపెట్టి మళ్లీ ఓట్లను దండుకుని ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు గతంలో ఎదులాపురం పరిధిలో వామపక్ష పార్టీలకు మిగతా పార్టీలకు కూడా అవకాశం ఇచ్చి ఉన్నారు అభివృద్ధి మాత్రం జరగలేదు నిరుద్యోగ యువత, మహిళలు అనేకమంది అసంఘటిత కార్మికులు ఒక్కసారి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి





కేంద్రం నుంచి వస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు నేరుగా ప్రజలకు అందించి సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ఎదులాపురం మున్సిపాలిటీ ప్రజల అందరి కర్తవ్యం అని నున్నా రవికుమార్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 4, వ వార్డ్ అభ్యర్థి శ్రీరంగం మాధవి,6 వ వార్డ్ హలావత్ లక్ష్మీ వారి విజయాన్ని కాంక్షిస్తూ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టేకుమట్ల వీరు, వేల్పుల సుధాకర్, నల్లమాస శ్రీనివాస్, పాగర్తి సుధాకర్ మల్లెబోయిన గోవిందరావు వీరన్న,కందరబోయిన గోపి ఇంకా తదితర మండల నాయకులు పాల్గొని భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ స్వచ్ఛందంగా ఎదులాపురం మున్సిపాలిటీలో అన్ని వార్డులలో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

## మీరే ఆత్మగౌరవం గురించి మాట్లాడుతున్నారా?

**ఇతరుల స్వేచ్ఛను హరించి**
**ఫోన్ ట్యాపింగ్ చేసింది మీరు కాదా?**
**ఇందిరా పార్క్ ధర్నా చౌక్**
**ఎత్తివేసిందిమీరు కాదా?**
**ట్యాపింగ్ విచారణ రాష్ట్ర గౌరవానికి**
**భంగం కాదు**
**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు**
**పాతూరి వెంకటస్వామి గౌడ్**

**దుబ్బాక ఫిబ్రవరి(నినాదం):** వినోద్ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును విచారణకు పిలవడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం కాదని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు.ఇతరుల యొక్క ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయంగా లబ్ధి పొందారని ఆరోపణలు ఉన్నాయని వాటిపైన కెసిఆర్ గారిని కేవలం సాక్షిగానే పిలవడం జరిగిందని దీనికి తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం అని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమని తెలిపారు. భార్యా,భర్తల ఫోన్లు ట్యాప్ చేసి వినడం మీ నీచ సంస్కృతికి నిదర్శనం కాదా అని తెలిపారు.ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పుల్లోకి నెట్టివేసి,రాష్ట్రాన్ని దివాలా తీసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి పేరుతో విచ్చలవిడిగా అప్పులు చేసి, రానున్న తరాలపై భారాన్ని మోపి బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నమే ఇప్పుడు జరుగుతోందని ఆరోపించారు.ఇతరుల స్వేచ్ఛను హరించేలా పాలన సాగించింది మీరు కాదా? పోరాటాల గడ్డ అయిన తెలంగాణలో ఇందిరా పార్కులో గల ధర్నా చౌక్‌ను ఎత్తివేసి, ప్రజాస్వామ్య హక్కులను కాలరాచింది మీరు కాదా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన చర్యలు మీరు చేసి ఇప్పుడు విమర్శించడం సిగ్గుచేటు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో చట్టానికి అందరూ సమానమేనని, అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అక్రమాలపై విచారణ జరగడం సహజ ప్రక్రియేనని పాతూరి వెంకటస్వామి గౌడ్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ వంటి తీవ్రమైన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిగితేనే నిజాలు బయటకు వస్తాయని తెలిపారు.విచారణను తెలంగాణ ఆత్మగౌరవంతో ముడిపెట్టి ప్రజలను భావోద్వేగాలకు గురిచేయడం సరికాదనీ, నిజాలను ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులందరిదేనని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, చట్టాన్ని అతిక్రమించిన వారెవరైనా చివరకు సమాధానం చెప్పక తప్పదని పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు .

## అధిష్టానం తీర్పు స్పష్టం... 12వ వార్డులో ఫర్జానా బేగం కాంగ్రెస్ అభ్యర్థి!

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 2 (నినాదం):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఫర్జానా బేగం షాకీర్ సిద్దికి ఈరోజు హైదరాబాద్ గాంధీ భవన్ నుంచి చరవాణి ద్వారా కాంగ్రెస్ పార్టీ ‘బి-ఫామ్’ కేటాయించినట్లు ఆయన పత్రికా ముఖంగా వెల్లడించారు.ఈ కేటాయింపుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అల్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిలు ఆమోదం తెలిపినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.తనపై నమ్మకం ఉంచి టికెట్ కేటాయించిన ఉమ్మడి జిల్లా మంత్రులకు ఫర్జానా బేగం షాకీర్ సిద్ధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మంగళవారం । తెలంగాణ
3 ఫిబ్రవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరవేస్తాం..

**చేవెళ్ల ఫిబ్రవరి 02( నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తామని బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు.సోమవారం చేవెళ్ల మున్సిపల్ ఎన్నికలకు దాఖలు చేసిన అన్ని బీజేపీ నామినేషన్ దరఖాస్తులు పూర్తిగా ఆమోదం పొందియి అని బి-ఫారాల పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి రాజేశ్వర్ పేర్కొన్నారు.. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారికి భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల బి--ఫారాలు పార్టీ ఇన్‌చార్జ్ వడ్డెపల్లి రాజేశ్వర్ రావు స్థానిక నాయకులతో కలిసి సమర్పించారు.. మున్సిపల్ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని అన్నారు. బిజెపి తోటే అభివృద్ధి సాధ్యమని, దేశంలోని యువత మోడీ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఎండా ఎగరవేస్తాం అని,దిమా వ్యక్తం చేసారు..ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీ అత్తెల్లి అనంత రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీ మల్లారి రమణ రెడ్డి పాండురంగ రెడ్డి అంజనేయులు డా. వైభవ్ రెడ్డి తదితర ప్రముఖ నాయకులు హాజరయ్యారు...



# చేవెళ్ల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం: మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి

**చేవెళ్ల ఫిబ్రవరి 02(నినాదం):** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తన గెలుపు వ్యూహాన్ని వేగవంతం చేసింది.సోమవారం చేవెళ్ళ మున్సిపల్ పరిదిలో అట్లాస్ ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల మున్సిపాలిటీ వార్డుల అభ్యర్థులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,కార్తీక్ రెడ్డి అధికారికంగా బి-ఫామ్‌లను అందజేశారు.

**-బి ఫాం అందుకున్న వారి వివరాలు...**

1. దూత మల్లేష్
2. డప్పు సువర్ణ చందు
3. బస్తేపురం నాగమణి శ్రీశైలం
4. శేరి పావని శివారెడ్డి
5. దేవుల పల్లి శ్రీనివాస్ రెడ్డి
6. కావలి లక్ష్మి
7. కుర్వ మంగమ్మ మల్లేష్
8. చాకలి గూడెం పాండు
9. బేగరి అనిల్ కుమార్
10. పెద్దోళ్ల గోపాల్
11. మొహమ్మద్ జహీద్
12. మిట్ట లతదేవి రంగారెడ్డి
13. వెంకమొల్ల కృష్ణ
14. తలారి యాదయ్య
15. నత్తి లావణ్య కృష్ణ రెడ్డి
16. కనకమామిడి నవనీత మల్లారెడ్డి
17. కడమంచి ఆనంద్
18. దండు లతాగౌరి సత్యం



బి-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు తమపై నమ్మకం ఉంచినందుకు పార్టీ నాయకత్వానికి సబితమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.అభివృద్దే మా మంత్రం గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే మన అభ్యర్థులను గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ప్రాంత సమగ్ర అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.

అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి, పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ కృష్ణారెడ్డి రెడ్డి,మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, దేశమళ్ళ ఆంజనేయులు,హన్మంతు రెడ్డి,కరుణాకర్ రెడ్డి,మల్ల రెడ్డి,రాం ప్రసాద్ , బ్యాగరి సుదర్శన్,ఉపేందర్ ,రవి కుమార్,ఆసిఫ్ ,పృథ్వీ,రాఘవేందర్ రెడ్డి,తలారి శ్రీనివాస్,తదితర నాయకులు, స్థానిక బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అభ్యర్థులు పాల్గొన్నారు.

## సమగ్రాభివృద్ధికి దిశగా అడుగులు... కార్పొరేటర్ శ్రవణ




**మల్కాజిగిరి, ఫిబ్రవరి 2 (నినాదం):** మల్కాజిగిరి డివిజన్ సమగ్రాభివృద్ధికి దిశగా అడుగు లు వేస్తున్నామని, త్వరలో మల్కాజిగిరి లో మరిన్ని భూగర్భ డ్రైనేజి పనులను ప్రారంభిస్తున్నామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో దాదాపు 25 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. విష్ణపురి కాలనీ పార్కులో దాదాపు 3 లక్షల వ్యయంతో మరమ్మత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మల్కా జిగిరి జోనల్ కార్యాలయంలో జరిగినటువంటి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిధుల కింద మరో కోటి రూపాయలను వెంటనే విడుదల చేయాలని, దానికి సంబంధించి ఓపెన్ ఎయిర్ జిమ్ లను మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను కోరగా వెంటనే మంజూరు చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మూర్తి,వర్ధని, రామ్మోహన్, రవి, వీరేష్, నందు మురళి,శర్మ, జైకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం**
**- బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే వార్డు మరింత అభివృద్ధి**

**దుబ్బాక ఫిబ్రవరి 02 (నినాదం):** భారతీయ జనతా పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని బిజెపి జిల్లా నాయకులు బాసంగారి వెంకట్ అన్నారు. సోమవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన 19వ వార్డు అభ్యర్థి కారంపూరి భవాని- ఉదయకర్ ను, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని వారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో లేదన్నారు. ఒకవేళ టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మన ఓటు అభివృద్ధికి నోచుకోకుండా పోతుందని అన్నారు. 19వ వార్డు బిజెపి అభ్యర్థి భవాని విద్యావంతురాలని, విద్యావంతురాలుకు



ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పట్ల మంచి అవగాహన ఉండి వార్డుని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు ముందుకు వెళుతుందన్నారు. వార్డు ప్రజలు ఓటుకు నోటు తమ్ముడు పోకుండా మద్యానికి బానిస కాకుండా మంచి నాయకురాల్ని గెలిపించుకున్నట్లయితే 19 వ వార్డు అభివృద్ధి పథంలో ముందుంటుందని అన్నారు. గత ఎన్నికల్లో దుబ్బాక మున్సిపాలిటీలో 20 వార్డుల్లో 19 వ వార్డు ఒక్కటి మాత్రమే బిజెపి గెలిచిందని, కానీ నేడు దుబ్బాక మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల సమస్యల కోసం నిరంతరం కృషిచేసే గొప్ప వ్యక్తి విద్యావంతురాలు కారంపురి భవాని అని వారన్నారు. వార్డు ప్రజలు ఒకసారి ఆలోచించి విద్యావంతురాలు అయిన బిజెపి అభ్యర్థి కారంపూరి భవాని ,కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి దూలం వెంకట్ గౌడ్, బిజెపి నాయ కులు మల్లు గారి రమణారెడ్డి, గవ్వల రమేష్, కారంపూడి బాలరాజ్,పగడాల నరేందర్, అంబటి శివ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చి గాగిల్లాపూర్లో వృద్ధురాలు దారుణ హత్య!

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం):** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్చి గాగిల్లాపూర్ లో దారుణ ఘటన జరిగింది. సుశీలమ్మ (70) అనే వృద్ధురాలిని గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. సోమవారం సాయంత్రం ఆమె తన ఇంట్లోనే సోఫాపై రక్తపు మడుగులో శవమై పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండగులు చెవి దిద్దులు తీసుకు వెళ్లినట్టు తెలుస్తుంది. క్లూస్ టీంతో రంగంలోకి దిగిన పోలీసులు, హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యువత ఓటర్ ఐడి నమోదు చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి2 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ మహదేవపూర్ చౌరస్తాలోని జగదీశ్వర్ రెడ్డి కార్యాలయం ముందు నూతన ఓటర్ కార్డు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువత నూతనంగా ఓటర్ గుర్తింపు కార్డు పొందుటకు కావల సిన వివరాలందించి ఓటర్ కార్డు పొందాలని తెలిపారు. అవసరమైన వారు నూతన ఓటర్ కార్డు కోసం నమోదు చేసుకోవ డంతో పాటు, ఓటర్ ఐడి కార్డులో ప్రస్తుత నివాస అడ్రస్ మార్పు కోవలసిన వారు ఈ కేంద్రం వద్దకు వచ్చి కావలసిన వివరా లను అందించి అడ్రస్ మార్పుతో పాటు నూతన ఓటర్



ఐడి కార్డులను పొందాలని ఆయన సూ చించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,నరేష్ కుమార్ రెడ్డి, భాస్కర్ రావు, నారాయ ణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు ఎస్. సంజీవ రెడ్డి, కాలనీవాసులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి,శ్రీ రేణుకా ఎల్లమ్మదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, శాంతి, సాంప్రదాయ విలువలను బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పద్మరెడ్డి, ఎం. యాది రెడ్డి, విజయ్ గౌడ్, చింత సురేష్, ఆకుల యాదయ్య, చింత మల్లేష్, భుజంగ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహా యాదవ్, బాల్రాజ్, జి. సత్యనారాయణ, ఎం. జంగారెడ్డి, నవీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దునోళ్ల సంజీవ రెడ్డి, మైసి గారి శ్రీనివాస్, శివ, గురువ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలవడం ఎంతో సంతోషానిచ్చింది

**మేకల రాము యాదవ్**





**మల్కాజిగిరి, ఫిబ్రవరి 2 ( నినాదం):** తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని హైదరాబాద్ నంది నగర్ లోని వారి నివాసంలో మల్కాజిగిరి మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రామారావు యాదవ్ (రాము యాదవ్) మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ సిట్ విచారణ అనంతరం తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి వర్యులు తెలంగాణ జాతి పీత (బాపు) కేసీఆర్ ఎంతో ఆప్యాయంగా పలకరించి, వారి పక్కకు కూర్చో మనడం, చాలా సంతోషంగా అనిపిం చిందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భీంగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసిన అధిష్ఠానం

**అభ్యర్థులకు బీ ఫామ్‌లు అందజేసిన జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి**




**ఆర్మూర్, ఫిబ్రవరి 2 (నినాదం):**కాంగ్రెస్ పార్టీ భీంగల్ మున్సిపల్ అభ్యర్థులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి చేతుల మీదుగా బీ ఫామ్ లు అందజేశారు.ఒకటవ వార్డు-ఆరేపల్లి శ్రీజ , రెండవ వార్డు- పర్స కుశలత, మూడవ వార్డు- తోట సతీష్ కుమార్నా, లుగవ వార్డు- విజయ కోటగిరి, ఐదవ వార్డు- గంగమణి కర్నె, ఆరవ వార్డు- బోదిరె నాగమణి, ఏడవ వార్డు - మహమ్మద్ అంజుం అలీ, ఎనిమిదవ వార్డు - మామారి సందీప్, 9వవార్డు- మల్లెల రాజశ్రీ,10వవార్డు - సంటి లత, 11వ వార్డు- సంగ్య మాలవాత్, 12 వార్డు- సుంకరి సౌమ్యలకు అందజేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**కాంగ్రెస్ హయాంలోనే పట్టణాభివృద్ధి.. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి,ఫిబ్రవరి2(నినాదం) :** కల్వకుర్తి నియోజ కవర్గంలోని కల్వకుర్తి, ఆమనగల్ మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకుందామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.సోమవారం కల్వకుర్తి పట్టణంలోని విజయేందర్ నివాసంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పట్టణాలుఅభివృద్ధి పథంలో రాణిం చాయని కల్వకుర్తి పట్టణంలో 70కోట్లతో, ఆమ నగల్ పట్టణంలో 68 కోట్లు తో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలోని రెండు మున్సిపాలిటీలలో మెజార్టీతో గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని 22 వార్డులలో 20 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కల్వకుర్తి





మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, ఆమనగల్ మున్సి పాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా శ్రీనివాస్ గౌడ్ లను నియమించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. 1వవార్డు వడ్డే శివ, 2వ వార్డు ప్రియాంక రంజిత్, 4వ వార్డు, ఉమ్లి హనుమ నాయక్, 5వ వార్డు కర్ణాకర్ రెడ్డి, 6వ వార్డు రేణుక రాజశేఖర్, 7వ వార్డు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,8వ వార్డు పద్మ,10వ వార్డు షేక్ ఏజాస్, 12వవార్డు మిర్యాల ప్రభావతి, 13వ వార్డుబృంగి ఆనంద్ కుమార్,14వ వార్డు కొలు కుల హైమావతి శ్రీనివాసులు, 15వ వార్డు అస్మిత చంద్రకాంత్ రెడ్డి, 16వ వార్డు లలితా వెంకట్ రెడ్డి, 17వ వార్డు షాన్ వాజ్ ఖాన్, 18 వ వార్డు రజియా బేగం మక్బూల్, 19వ వార్డు సోఫీ మహ మూద్, 20వ వార్డు చిమ్ముల లలితా శ్రీకాంత్ రెడ్డి, 21వ వార్డు మబ్బు రామరాజు, 22వ వార్డు రాజేష్ కుమార్‌లకు బీఫామ్ లను ఎమ్మెల్యే అందజేశారు.ఈసమావేశంలో ఎస్సీ ఎస్టీ మానిట రింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల రాములు, మాజీ సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, రవిగౌడ్, రమాకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు యువత చొరవ చూపాలని సూచన



**సిద్దిపేట (దుబ్బాక) నినాదం:** పుట్టినరోజులు ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైనవి, అవి జీవితంలోని మరో సంవత్సరాన్ని, ప్రేమను, జ్ఞాపకాలను, చిరునవ్వును గుర్తు చేస్తూ ప్రతి వ్యక్తికి ప్రాణం పోస్తాయి. అలాంటి పుట్టినరోజును మరింత అర్థవంతంగా ఎందుకు చేసుకోకూడదని అనుకున్నాడు తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పిట్ల వెంకట్ సోమవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయం ఆవరణలో ఒక చెట్టును నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ జన్మదినం రోజున పర్యావరణ పరిరక్షణ కోసం ఒక మొక్కను నాటలని,యువత జన్మదినం రోజున మద్యం తాగడం, పార్టీలు చేసుకోవాడం, బైక్ రైడ్స్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. రోజు రోజుకు అడవులు నశించి పోయి, కాలుష్యం పెరిగిపోయి సకాలంలో వర్షాలు కురవక ప్రజలకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని, ఆ ఇబ్బందులు రాకూడదు అంటే చెట్లను నాటి పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జీడిపల్లి రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవీందర్, నాయకులు స్వామి గౌడ్ బాలేష్ యాదవ్, పర్శరాములు, గోవర్ధన్ రెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

# పార్టీ కోసం సైనికుడిలా కష్టపడ్డాను..

**2014,2018,2023 దామన్న గెలుపు కోసం కృషి చేశా**

**టికెట్ రాకపోవడం బాధాకరం**

**25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోడి శివ**

**సూర్యాపేట ప్రతినిధి, (నినాదం):** కష్ట సమ యంలో పార్టీ కోసం సైనికుడిలా కష్టపడ్డానని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన తనకు పార్టీ టికెట్ దక్కలేదని 25 వ వార్డు కాం గ్రెస్ పార్టీ నాయకుడు కోడి శివ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జాబితా విడుదల చేయడంతో టికెట్ ఆశించిన తనకు టికెట్ రాకపోవడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ



కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికలలో వార్డులో ప్రతి ఇంటికి తిరిగి దామన్న గెలుపు కోసం కృషి చేశానని 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకు వెళుతూ వార్డు ప్రజల ఆశీస్సులు పొందానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఎటువంటి పిలుపునిచ్చిన పార్టీ అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నానని కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా తాను అన్ని విధాలుగా పార్టీకి సేవ చేశానని తెలిపారు. పలుమార్లు కాంగ్రెస్ పెద్దలకు వాటిలో గెలిచి చూపిస్తానని చెప్పిన నేడు తనకు టికెట్ రాకపోవడం బాధాకరమని టికెట్ తనకు వస్తే వార్డు ప్రజల మద్దతుతో తాను తప్పక గెలిచి చూపించే వాడిని అన్నారు. గతంలో తనకు టికెట్ ఇస్తానని చెప్పి నేడు టికెట్టు ఇవ్వకపోవడం బాధాకరమని వాపోయారు. దామోదర్ రెడ్డి బతికి ఉంటే తనకు టికెట్ తనకే వచ్చేదని సూర్యాపే టలో వర్గ పోరుతో నాలాంటి ఎంతోమంది నాయకులు సతమత మవుతున్నారని అన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**11 వ వార్డు అభ్యర్థిని గెలిపించండి..**
**-పిఏసిఎస్ చైర్మన్ గోల ప్రతాప్ రెడ్డి.**



**చేవెళ్ల,ఫిబ్రవరి2(నినాదం):**కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పరపరచిన 11 వాడు అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డి ని గెలిపించాలని పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ 11వవార్డులో ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహిం చారు. ప్రచార కార్యక్రమంలో ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటువేసి అత్యధిక మెజార్టీతో మధుసూదన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యం అన్నారు.

## కాశీ విశ్వేశ్వరయ్య స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**సిద్దిపేట (దుబ్బాక)నినాదం:** దుబ్బాక నియోజకవర్గం స్వగ్రామమైన పోతారం గ్రామంలో కాశీ విశ్వేశ్వరయ్య స్వామి వారి మొదటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో దుబ్బాక శాసనసభ్యులు గౌరవనీయులు కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని, గ్రామ ప్రజల సుఖశాంతులు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో పోతారం గ్రామ రెడ్డి సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచార జోరు...

**ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గోపాల్ రెడ్డి**



**చేవెళ్ల ఫిబ్రవరి 02(నినాదం):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పామెన వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి ధవల్గారి గోపాల్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకుని పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇస్తున్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని చెయ్యి గుర్తుకే ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి....

**వేల్పూర్ మండల ఏపీఎం, అధ్యక్షురాలు వెల్లడి**



**ఆర్మూర్, ఫిబ్రవరి2 (నినాదం):**వేల్పూర్ మండల కేంద్రంలోని ధనలక్ష్మి గ్రామ సంఘం పరిధిలోని కొమురెల్లి మల్లన్న స్వయం సహాయక సంఘం సభ్యురాలు అయినటువంటి రాజశ్రీ, శ్రీ వెంకటేశ్వర స్వగృహ ఫుడ్స్ ఎంటర్ప్రైజెస్ ని ఏపీఎం బత్తుల మాణిక్యం, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సోమవారం రోజున వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ, మహిళలు స్థానిక అవసరాలను గుర్తించి చిన్న తరహా వ్యాపారాలు చేస్తూ వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు వ్యాపారాలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసి వాటికి అవసరమ య్యే రుణాలు ఐకెపి ద్వారా పొందాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సరోజిని ఏపిఎం, బత్తుల మాణిక్యం,సిసి లు వెన్న మురళి, సాయన్న ,సరళ,లక్ష్మీ, సునీత గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు రాజశ్రీ,వివో ఏ లు,కావ్య, లావణ్య,మాధురి,మానస, సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ప్రజా ఆశీస్సులతో కౌన్సిలర్ బరిలో లావుడియా ఉషా రమేష్



**కోదాడ, ఫిబ్రవరి 2(నినాదం):** కోదాడ పట్టణంలో 2వ వావార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా లావుడియా ఉషా రమేష్ బరిలో నిలవను న్నారు. స్థానిక వార్డు ప్రజల ఆశీస్సులతో వారి ఆకాంక్ష మేరకు ఆమె పోటీకి సిద్ధమయ్యారు. ఇప్పటికే నామినేషన్ వేసిన ఉష తన ప్రచారానికి నేటి నుండి ప్రారంభించనున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రధాన పార్టీ నుండి బీఫామ్ వచ్చిన రాకున్నా స్వతంత్ర అభ్యర్థి గానైనా పోటీలో ఉంటున్నానన్నారు. స్థానికంగా ఉష భర్త జర్నలిస్టు కావడంతో వార్డులో మంచి పేరు ఉంది. అందరితో కలిసే కుటుంబం కావడంతో ప్రజలందరూ కూడా వారికి మద్దతు తెలిపేందుకు సిద్ధమయ్యారు. ఉషా బరిలో ఉండడంతో ఈ వార్డులో పోరు ఆసక్తికరంగా మారింది.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# సూపర్‌మ్యాక్స్ పరిశ్రమ సంఘటనపై సమగ్ర విచారణ చేయాలి

### పలు కార్మిక సంఘాలతో కీలుకాని లక్ష్మణ్ ధర్నా



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం)**
జీడిమెట్ల పారిశ్రామిక వాడ జీడిమెట్ల ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న సూపర్ మాక్స్ కంపెనీ జేఏసీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు కంపెనీ గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక నాయకులు సిఐటియు ఎఐటియుసి, ఐఎన్టియుసి, బీఆర్ఎస్ కే వి , సంఘాల నాయకులు కీలుకాని లక్ష్మణ్, ఉమామహేష్, గుంజ శ్రీనివాస్, రవి సింగ్ మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన రహదారి పక్కనున్న సూపర్ మ్యాక్స్ కంపెనీలోని కోట్ల విలువైన మిషనరీని గుట్టు చప్పుడు కాకుండా వారాల కొద్ది కంపెనీలో తిష్ట వేసి జీడిమెట్ల నుండి హిమాచల్ ప్రదేశ్ కు తరలించడం జరిగింది. దొంగిలించబడిన మిషనరీలను తరలించే క్రమంలో లారీలు పెట్టింది ఎవరు, మిషనరీ కి సంబంధించిన బిల్లులు జీడిమెట్లలో ఏ కంపెనీ నుంచి చేశారు, ఈ దొంగతనానికి సంబంధించి పూర్తిగా సహకరించి డబ్బులు ఖర్చు పెట్టి సహకరించిన పెద్దలు ఎవరనీది తేల్చవలసింది పోలీస్ అధికారులే అని పేర్కొన్నారు. విలువైన మిషనరీలను రహస్యంగా తరలించకపోయిన విషయాన్ని తెలుపవలసిన పోలీస్ అధికారులు మాత్రం జేఏసీ నాయకులు పోలీసు వాళ్ళని కలిసి దీని వెనకాల ఉన్నది ఎవరు అని అడిగితే మీకు చెప్పాల్సిన అవసరం లేదు, మీరు మమ్మల్ని అడగవద్దు అని చెప్పడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క కార్మికులేమో మూడు సంవత్సరాల నుండి పెండింగ్ జీతాలు రాక కంపెనీ నుండి రావాల్సిన బకాయిల గురించి జేఏసీగా ఏర్పడి కోర్టుల చుట్టూ, అధికార పార్టీల నాయకుల చుట్టూ, లేబర్ ఆఫీసుల చుట్టూ చెప్పులు, కాళ్లు అరిగేలాగా తిరిగినా కార్మికులకు రావలసిన బకాయలు రాకపోవడంతో కార్మికులు కుటుంబాలను పోషించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు లేక, లోను బకాయిలు చెల్లించలేక, పిల్లల ఫీజులు కట్టలేక ఇంటి అద్దెలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే కార్మికులు పదుల సంఖ్యలో గుండెపోటుతో మృతి చెందారని, చనిపోయిన వాళ్ళ అంత్యక్రియలు కూడా చందాలు వేసుకొని చేయవలసి వస్తుందని నాయకులు వాపోయారు. ఇంత జరుగుతున్నా కార్మిక శాఖ అధికారులు, అధికార పార్టీల ఎమ్మెల్యేలు, మంత్రులు ఏమి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు మేము మీకు అండగా ఉన్నాం, మా ప్రభుత్వం రాంగనే మీ సమస్యను పరిష్కారం చేస్తామని వాగ్దానాలు ఇచ్చారే తప్ప మూడు సంవత్సరాల నుండి సమస్యను పరిష్కారం చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా కార్మిక శాఖ అధికారులు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సూపర్ మాక్స్ కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో మేడ్చల్ జిల్లాలో ఉన్న అన్ని కార్మిక సంఘాల తో జేఏసీగా ఏర్పడి సూపర్ మ్యాక్స్ కార్మికుల సమస్య పరిష్కారం కోసం జీడిమెట్ల నుండి లేబర్ ఆఫీస్ అంజయ్య భవన్ వరకు వేల మందితో పాదయాత్ర చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు న్యాయం జరిగేలా ఐ ఆర్ పి నిర్ణయం తీసుకోవాలని, ఈ దొంగతనం వెనకాల పాత యాజమాన్యం మల్హోత్రా మీద కార్మికులకు అనుమానం ఉన్నదని వెంటనే సి ఓ సి నుంచి పాత యాజమాన్యం మలహోత్రాను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ మాక్స్ జేఏసీ నాయకులు ఈశ్వర్ రావు, లక్ష్మారెడ్డి, సురేష్, రవీందర్, శ్రీనివాస్ , మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అశ్వాపురం తహసిల్దార్‌గా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ఐఏఎస్ బాధ్యతలు స్వీకరణ





**అశ్వాపురం, ఫిబ్రవరి 2 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల తహసిల్దార్‌గా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ఐఏఎస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆయనకు స్వాగతం పలికారు. తహసిల్దార్ మణిధర్, డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వర రావు, ఆర్ఐ లీలావతి, యూడీసీ కనక లక్ష్మి తో పాటు జీపీవోలు, కార్యాలయ సిబ్బంది ట్రైనీ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. మార్చి 1వ తేదీ వరకు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ఐఏఎస్ అశ్వాపురం తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎంపీడీఓ




**అశ్వాపురం, ఫిబ్రవరి 2 (నినాదం):** మండల పరిధిలోని మిట్టగూడెం గ్రామంలో సోమవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్ మిట్టగూడెం లో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా మైదానంలో రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ యువత శారీరక దృఢత్వం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడమే ఈ క్రీడల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీ పడి, విజయం--పరాజయాలను సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత మరింత బలపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, క్రీడా నిర్వాహకులు, కోచ్‌లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్లెలమడుగు గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**అశ్వాపురం, ఫిబ్రవరి 2 (నినాదం):** మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే పాయం క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేతో. సర్పంచ్, గ్రామ ప్రతినిధులు చర్చించారు. ముఖ్యంగా నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణం, అంతర్గత రోడ్ల అభివృద్ధి, త్రాగునీటి సమస్య పరిష్కారం తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము పెద్ద రాఘవులు, ఆవుల రవి, మనది వెంకన్న, గొడ్ల విజ్జి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం కి శాలువాతో సత్కరించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే, గ్రామ అభివృద్ధి పనులకు తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత - కేసు నమోదు




**అశ్వాపురం, ఫిబ్రవరి 2 (నినాదం):** మండల పరిధిలోని అమర్ధ కాలనీ వద్ద సోమవారం తెల్లవారుజామున గోదావరి నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. కనితి శ్రీనివాస్ అనే వ్యక్తి వద్ద నుంచి ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ట్రాక్టర్ డ్రైవర్ కనితి శ్రీనివాస్‌తో పాటు ట్రాక్టర్ యజమాని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన పాయం నాగేశ్వరరావు పై (పిడిపిపి)యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు అశ్వాపురం పోలీస్ స్టేషన్ అధికారులు వెల్లడించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

### భాగ్యరథి ఛాంపియన్స్ లీగ్ -- 2026"

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- క్రీడలతో క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు కనబడతాయి
- ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడా సమ్మేళనంలో భాగంగా నిర్వహిస్తున్న "భాగ్యరథి ఛాంపియన్స్ లీగ్ -- 2026" క్రికెట్ టోర్నమెంట్‌ను హెచ్‌ఎమ్‌టీ క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఆయనతో పాటు అమ్లేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడంతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించడం భాగ్యరతి కళాశాల లక్ష్యంగా పేర్కొన్నారు. క్రీడలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో అవసరమని, క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, శారీరకంగా మానసికంగా దృఢంగా తయారుచేస్తాయని వివరించారు. డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. భాగ్యరథి డిగ్రీ కాలేజీ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రోత్సాహం అందిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచేలా ప్రోత్సహిస్తామన్నారు. క్రీడా పోటీలలో చురుకుగా పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌తో పాటు, ఆటగాళ్లను ఉత్సాహపరిచేలా అతిథులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బుగ్గారం పోచమ్మల జాతర-రథోత్సవం





- తండోపతండాలుగా తరలివచ్చిన భక్తజనం



**బుగ్గారం, ఫిబ్రవరి 2, (నినాదం):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం శ్రీ ముత్యాల పోచమ్మ - నల్ల పోచమ్మ ల జాతర - రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తండోప తండాలుగా భక్త జనం వివిధ జిల్లాల నుండి, అంతర్ రాష్ట్రాల నుండి వేలాదిగా తరలి వచ్చారు. ఆలయ కమిటి చైర్మన్ మసర్తి నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. దావతోళ్ల విన్యాసాలు, ఒగ్గు కళాకారులు, డప్పు కళాకారులు నిర్వహించిన నృత్యాలు, కళాప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటి చైర్మన్ మసర్తి నర్సయ్య తనయుడు నరేష్ దంపతులు శ్రీ ముత్యాల పోచమ్మ - నల్ల పోచమ్మ లకు ప్రత్యేకంగా వండిన బోనాలను ఊరేగింపుగా తీసుకు వెళ్ళి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించారు. దావతోళ్లు రంగు - రంగుల పిండితో వేసిన ముగ్గులు (పట్టు ), అన్నంతో ఏర్పాటు చేసిన దిష్టి కుంభం, ప్రకృతి పరమైన పూలతో నిర్వహించిన రథం యొక్క అలంకరణ భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతరకు విచ్చేసిన భక్త జనం, ప్రత్యేకంగా సుదూర ప్రాంతాల నుండి పోచమ్మ తల్లుల జాతర కోసం మాత్రమే తరలి వచ్చిన భక్త జనం అమ్మవార్లను దర్శించుకొని వారి - వారి మొక్కలు తీర్చుకున్నారు. కట్న కానుకలు సమర్పించి వారి భక్తిని చాటు కున్నారు. బుగ్గారం ఎస్సై జి. సతీష్ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ బలగాలు, పోలీస్ సిబ్బంది తగిన చర్యలు తీసుకొని బందోబస్తు నిర్వహించారు. భక్తుల వాహనాలను ప్రత్యేక స్థలాలలో పార్కింగ్ చేయించి ట్రాఫిక్ ఇబ్బందులను నియంత్రించారు. హమాలి సంఘం వారు, ఆలయాల కమిటి సభ్యులు, కార్యవర్గం ప్రత్యేక కృషి సలిపినారు. ఉచిత సేవలను అందజేసి రుచి - శుచి కరమైన వంటకాలు చేసి కూరగాయల భోజనాలతో అన్నదానం చాలా గొప్పగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ - రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య - శ్రీనివాస్ లతో పాటు పాలక వర్గం వార్డ్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కాంగ్రెస్, టిడిపి, డీఎస్పీ మండల పార్టీల అధ్యక్షులు వేముల సుభాష్, పెద్దనవేని రాగన్న, దూడ పోచ రాజయ్య, మాజీ సర్పంచ్ లు మసర్తి రాజారెడ్డి, లక్ష్మి, మూల సుమలత - శ్రీనివాస్, నాయకులు శంకర్, రాజన్న, సత్తన్న, మల్లయ్యా, మల్లేశం, పోచమల్లు తదితరులతో పాటు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. భక్తులు, మహిళలు స్వయంగా అమ్మవార్ల రథాన్ని లాగి వారి భక్తిని చాటుకున్నారు.

# మున్సిపల్ బరిలో జనసేన అభ్యర్థులు..

### అభ్యర్థులకు బీఫారం అందజేసిన నాయకులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 2 (నినాదం):** హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థులకు జనసేన పార్టీ తెలంగాణ ప్రచార కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఆర్కే సాగర్ సూచన మేరకు బి ఫాం అందజేసిన హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్,దేవి శ్రీనివాస్.. గట్టు నారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా కష్టపడి పనిచేసి, గెలుపు కోసం కృషి చేయాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె మహేష్ గౌడ్, దేవి శ్రీనివాస్ ,గట్టు నారాయణ, అజయ్, రాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

### మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి



**సిద్దిపేట ఫిబ్రవరి 2 (నినాదం):** పట్టణంలోని 7వ వార్డ్ లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ వర్గాలకు బాకీ పడ్డ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు విస్మరించిన కాంగ్రెస్ కు ప్రజల బుద్ధి చెప్పాలని విమర్శించారు. 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఏ ఒక్క ఆమెని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. గత 25 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో రైతు భరోసా కింద ఒక్కో రైతుకు ఇప్పటివరకు రెండు లక్షల రూపాయలు బాకీ పడింది. అన్నారు మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకి 2500 చొప్పున 24 నెలలకు 62 వేల500 బాకీ పడింది. అన్నారు ఈ కార్యక్రమం లో 7 వార్డ్ బి ఆర్ ఎస్ నేతలు పిండి అరవింద్, గూడూరి రాజు(బండల), అభిబ్, కౌన్సిలర్స్ శ్రీనివాస్ యాదవ్, విటోభ, బింగి రాజేశం, సాయి, పట్టణ యూత్ అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేముల నగేష్, కంటెమ్ రాజు, మంచే నర్సింహులు, పత్రి శ్రీనివాస్.రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా నీలం యాదగిరి

**సిద్దిపేట, ఫిబ్రవరి 2 (నినాదం):** సిద్దిపేట పట్టణ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులుగా నీలం యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఆకుల కిష్టయ్య, కార్యదర్శిగా నాయకం సత్యనారాయణ (ఓటింగ్ ద్వారా), సహాయ కార్యదర్శిగా చెంది సత్యనారాయణ, కోశాధికారిగా కే.ఆర్. సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పెట్టుగారి శ్రీనివాస్, ఆకుల దేవేందర్, కర్రు శ్రీనివాస్, ధర్మారం రమేష్, రెండ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆర్థిక సంఘ సభ్యులుగా బస్సా మన్మోహన్, మడిపల్లి బాపయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో కార్యదర్శి పదవికి మాత్రమే ఓటింగ్ నిర్వహించగా, మిగిలిన అన్ని పదవులు ఏకగ్రీవంగా భర్తీ అయ్యాయి. సలహా సంఘ సభ్యులు భూశెట్టి భూమయ్య, నాయకం తిరుపతి, బస్సా శ్రీనివాస్, ఆకుల మల్లేశం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది.

## చర్లపల్లి డివిజన్ సాయి కృష్ణ ఎన్‌క్లేవ్‌లో కార్పొరేటర్ పర్యటన



**కాప్రా, ఫిబ్రవరి 2 (నినాదం) :** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి కృష్ణ ఎన్‌క్లేవ్‌లో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, వీధిదీపాల వంటి పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే అవసరమైన పనులు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భుక్యా శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా ఎస్.వి. తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జె. శంకర్ గౌడ్ , మేడ్చల్ - మల్కాజిగిరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ (ఏఎంసీ డైరెక్టర్) నాగిళ్ల బాల్ రెడ్డి , కాలనీ వాసులు డి. హంసారావు, కె.శ్రీనివాస్, అగేష్ గౌడ్, అశోక్ గౌడ్, డి. మురళి, పి.ఎస్.మూర్తి, జె. శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 3 ఫిబ్రవరి 2026


## ముజీ మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 02 (నినాదం):**
నిర్మల్ రూరల్ మండలంలోని ముజ్గి మల్లన్న జాతర సందర్భంగా మల్లన్న ఆలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జమాల్, అశ్వత్థామ, రాజేశ్వర్, ముత్యం, శ్రీనివాస్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల హక్కుల కోసం న్యూ ఆదర్శ యూనియన్



**నల్లబెల్లి, ఫిబ్రవరి 2 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నందిగామరేలకుంట జంట గ్రామాల ఆటో డ్రైవర్ల హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తున్న న్యూ ఆదర్శ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో డ్రైవర్ల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సమిష్టిగా పరిష్కరించాలనే లక్ష్యంతో నూతన కమిటీని ప్రకటించారు. యూనియన్ అధ్యక్షుడిగా మోర్తాల రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గుగులోతు శంకర్, కార్యదర్శిగా రాచెల్లి దిలీప్, కోశాధికారిగా రచ్చ నరేష్, సలహా కార్యవర్గ సభ్యుడిగా సిహెచ్. బస్వరాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఆటో డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్ల మధ్య ఐక్యత, పరస్పర సహకారం మరింత పెంపొందించడమే యూనియన్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, అధికారుల వద్ద తలెత్తే ఇబ్బందులు, వాహన అనుమతులు, రూట్ సమస్యలపై యూనియన్ తరపున సమిష్టిగా పోరాడతామని స్పష్టం చేశారు. యూనియన్ నియమ నిబంధనలకు కట్టుబడి పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రతి ఆటో డ్రైవర్ సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆటో డ్రైవర్లు యాకయ్య, కిషన్, నాగేందర్, సురేష్, అశోక్, రాము, అనిల్, పృథ్వీరాజు, సుమన్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.


## వికసిత్ భారత్ లో దివ్యాంగులకు చోటు ఎక్కడ ?

**నల్లబెల్లి, ఫిబ్రవరి 2 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 బడ్జెట్‌లో దివ్యాంగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎన్‌పీఆర్‌డీ (ఇండియా) వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు విమర్శించారు. దివ్యాంగులకు నెలకు కేవలం రూ.300 పింఛన్ ఇవ్వడం మోదీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. రూ.300తో ఈ రోజుల్లో ఒక పూట భోజనం కూడా రాని పరిస్థితి ఉందని, అలాంటప్పుడు నెల మొత్తం దివ్యాంగుడికి ఇచ్చే పింఛన్ రూ.300 మాత్రమే ఉండటం దివ్యాంగులపై చూపుతున్న అవహేళన అని ఆగ్రహం వ్యక్తం



చేశారు. నేడు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 2012 నుంచి ఇప్పటివరకు దాదాపు 14 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా గాంధీ జాతీయ దివ్యాంగుల పింఛన్ రూ.300 వద్దే నిలిచిపోయిందని గుర్తు చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినా, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి దేశంలోని కోట్లాది మంది దివ్యాంగులకు కనీసం రూ.5,000 పింఛన్ ఇవ్వాలనే చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి కేటాయింపులు పెంచామని చెప్పడం పచ్చి అబద్ధమని అన్నారు. కొత్తగా ప్రకటించిన పథకాలు కేవలం పాత పథకాలకు పేర్లు మార్చినవే తప్ప, క్షేత్రస్థాయిలో దివ్యాంగుల జీవన పరిస్థితులను మెరుగుపరచేవి కావని స్పష్టం చేశారు. వికసిత్ భారత్ ,అంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం దివ్యాంగులను మాత్రం అంధకారంలోకి నెట్టేస్తోందని ఆరోపించారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులకు అందాల్సిన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం తగిన నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని అన్నారు. జనాభాలో గణనీయంగా ఉన్న దివ్యాంగులకు బడ్జెట్‌లో కనీసం 1 శాతం నిధులు కూడా కేటాయించకపోవడం కేంద్ర ప్రభుత్వ వివక్షకు నిదర్శనమన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్‌ను రూ.5,000కు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా దివ్యాంగులను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఆశీర్వదించండి సేవకుడిలా పని చేస్తా
### -9 వ వార్డు అభ్యర్థి బేగరి అనిల్.



చేవెళ్ల ఫిబ్రవరి02 (నినాదం):- ఆశీర్వదించండి సేవకుడిలపనిచేస్తా అనిమున్సిపల్ 9వ వార్డు అభ్యర్థి బేగారి అనిల్ అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పాల్గొని9 వ అభ్యర్థి బేగారి అనిల్ పార్టీ బీ-ఫారం అందజేశారు. అనంతరం అభ్యర్థి అనిల్ మాట్లాడుతూ..ప్రజల ఆశీర్వాదంతో గెలిచి వార్డు సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం దామరగిద్ద గ్రామంతో పాటు 9వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి, కేసీఆర్ నాయకత్వంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. డ్రైనేజీ, అంతర్గత రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. మహిళలు, యువత, రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని మద్దతు తెలిపారు.

# గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలి
### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 02.(నినాదం):**
రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాల వారిగా పుష్కర ఘాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాసర పుష్కర ఘాట్ వద్దకు పుష్కరాల స్నానాలు ఆచరించే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి పుష్కర ఘాటు వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ఆయా మండలాల వారీగా రెవెన్యూ, వివిధ విభాగాల ఇంజనీరింగ్, పోలీసు, విద్యుత్, శాఖల అధికారులు లు వెంటనే పుష్కర ఘాట్ల



ప్రాంతాలను సందర్శించి, అక్కడ అవసరమైన ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. అన్ని పుష్కర ఘాట్ ల వద్ద అవసరమైన పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. భక్తుల కొరకు దుస్తులు మార్చుకునే గదులు, త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పుష్కర ఘాటు వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు, దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కర ఘాట్ల వరకు అవసరమైన రోడ్డు సదుపాయం కల్పించాలని చెప్పారు. ఎప్పటికప్పుడు మెరుగైన పారిశుధ్యం కొనసాగించాలని వివరించారు. పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాలలో వంగిన, పాడైన విద్యుత్ స్తంభాలను మార్చాలని పేర్కొన్నారు. మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పార్కింగ్ ప్రాంతాలలో, పుష్కర ఘాట్ ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులను అంచనా వేస్తూ దానికి అనుగుణంగా సంబంధించిన మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుల్ల సమ్మక్క జాతర ఆదాయం రూ.21 లక్షల988

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 02(నినాదం):**
సుల్తానాబాద్ మండలం మినీ మేడారం నీరుకుల్ల వేగురుపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఆదా యం మొత్తం 21 లక్షల 988 రూపాయలు వచ్చి నట్లు ఆలయ ఈవో ముద్దసాని సాయి శంకర్ తెలియ జేశారు. హుండీ ఆదాయం12 లక్షల 7 వేల 686, టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం మూడు లక్షల పదివేల 870, వేలం ద్వారా వచ్చిన ఆదా యం ఐదు లక్షల 88వేల 332, ఇతరముల ద్వా రా వచ్చినవి2100, మొత్తం ఆదాయం 21 లక్షల 988 కాగా, ఒక్క గ్రామ్ 700 మిశ్రమ బంగారం తో పాటు 375 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈ వో ముద్దసాని సాయి శంకర్ తెలిపారు.



## మున్సిపల్ కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పటిష్ట భద్రత మధ్య నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ చేపట్టిన భద్రతా చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లెక్కింపునకు అవసరమైన సిబ్బందిని ముందుగానే కేటాయించాలని, గదుల్లో సరిపడా టేబుళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సీటింగ్ సదుపాయం కల్పించాలన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, భోజన వసతి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో



లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, తహసిల్దార్ రాజు తదితరులు ఉన్నారు.

## బుజ్జి మల్లన్న రథయాత్రలో పాల్గొన్న ఎస్పీ డా. జి.జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 02.(నినాదం):**
నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలో ఘనంగా నిర్వహించనున్న ప్రసిద్ధ మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నీ మల్లన్న స్వామి ఆలయ కమిటీ వారు శాలువ వేసి సన్మానించారు. అనంతరం జిల్లా రాజూ కొబ్బరికాయను కొట్టి పూజలు నిర్వహించి మల్లన్నరథ యాత్రను ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్కడున్న శివ శక్తులతో, భక్తులతో మాట్లాడారు. శతాబ్దాల చరిత్ర కలిగిన మల్లన్న జాతరకు నేను



హాజరవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ , పటిష్ట బందోబస్తు నిర్వహించినందుకు ఇతర పోలీస్ అధికారులను అభినందించారు.

## కొండాయిలు పల్లిలో ఉపాధి హామీ పనులకు శ్రీకారం

**నల్లబెల్లి, ఫిబ్రవరి 2 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాయిలు పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద చేపట్టనున్న అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ ఎరుకల స్వప్న నరేష్, ఉపసర్పంచ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎరుకల స్వప్న నరేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి వేగవంతం చేయడంతో పాటు గ్రామీణ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అవసరమైన రహదారులు, కాలువల శుభ్రపరిచే పనులు, నీటి సంరక్షణ చర్యలు, పర్యావరణ అభివృద్ధికి సంబంధించిన పనులను దశలవారీగా అమలు చేస్తామని చెప్పారు. దీంతో గ్రామ మౌలిక వసతులు మెరుగుపడటమే కాకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పనులు నాణ్యతతో పాటు పారదర్శకంగా,నిర్వహిస్తామని, కూలీలకు



సమయానికి కూలి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలు వాయిదా

**కాగజ్ నగర్ ఫిబ్రవరి 2(నినాదం):** డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా పడ్డాయి. కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్‌లో ఈ నెల 7వ తేదీ నుండి జరగాల్సిన 1వ, 3వ 5వ సెమిస్టర్ పరీక్షలు, యూనివర్సిటీ తాజా నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 17-02-2026 నుండి నిర్వహించబడతాయని కళాశాల వర్గాలు తెలిపాయి. ఈ మార్పును విద్యార్థులందరూ గమనించాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే. శ్రీదేవి కళాశాల కో-ఆర్డినేటర్ తూడురు దత్తాత్రేయ ఒక ప్రకటనలో వెల్లడించారు. 7వ తేదీన జరగాల్సిన పరీక్షలు వాయిదా పడినందున, విద్యార్థులు గందరగోళానికి గురికాకుండా సవరించిన తేదీల ప్రకారం పరీక్షలకు హాజరుకావాలని వారు సూచించారు. మరిన్ని వివరాల కోసం పరీక్షా షెడ్యూల్ లేదా ఇతర సందేహాల కోసం విద్యార్థులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు 9494314314, 9160144943,9866398678 ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది తెలిపారు

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి
### - డీఎస్పీ రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ ఫిబ్రవరి 2(నినాదం):** మున్సిపలిటి స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను మిర్యాలగూడ డి ఎస్పీ కె.రాజశేఖర్ రాజు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో ప్రతిభ భవిష్యత్తు బంగారుమయమౌతుందన్నారు. కార్యక్రమంలోఎంపీడీఓ ఎం.శేషగిరి శర్మ, ఎంపిఓ మాతంగి రమేష్, మండల విద్యాధికారి ధర్మానాయక్ పాల్గొన్నారు. రాజారత్నం, రామకృష్ణారెడ్డి, సైదులు, శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య సాహీద్, అనిల్ కిరణ్, శోభారాణి మనోహరి, అరుణ శ్రీలేఖ, సావిత్రి సతీష్ పిఇటిలు ఇందిర, వినోద పీడీలు ఆటలపోటీలు నిర్వహించారు.

## బుగ్గారం మండల కేంద్రం అభివృద్ధి కొరకు సహకరించాలని కేంద్రమంత్రికి వినతి



**బుగ్గారం, ఫిబ్రవరి 2(నినాదం):**
బుగ్గారం మండలం అభివృద్ధి కొరకు పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలని అదనంగా కొన్ని నిధులు మంజూరు చేసి బుగ్గారం మండలం అభివృద్ధికి సహాయ పడాలని బిజెపి సీనియర్ నాయకులు చుక్కా మల్లారెడ్డి సోమవారం నాడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం అందజేశారు. బుగ్గారం మండలం బిజెపి శ్రేణుల్లో కొంత జోష్ అవసరమని బిజెపి కార్యకర్తల కోసం కొన్ని పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

# మతోన్మాద బీజేపీనీ ఓడించండి.. సిపిఎం అభ్యర్థిని గెలిపించండి
### -సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి (నినాదం):**
మున్సిపల్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ పార్టీ అభ్యర్థులను ఓడించాలని,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. సోమ వారం రోజున స్థానిక పార్టీ కార్యాల యంలో మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎర్రజెండాకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే వార్డుల అభివృద్ధి జరుగుతుందన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డులో తమ పార్టీ అభ్యర్థి వడ్లూరి దివ్య కిషోర్ బరిలో ఉన్నారని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ఓటర్లను కోరారు. తాము పోటీ చేయని చోట ఏ పార్టీకి మద్దతు ప్రకటించాలో రెండు రోజుల్లో నిర్ణయం వెల్లడిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి ఆదివారం ప్రవేశా ఎట్టిన బడ్జెట్తో పేద మధ్యతరగతి వర్గాల కు ఒరిగింది ఏం లేదని సబ్ కా సాత్, సబ్ కా వికాస్ మాటలకే పరిమితమని, కార్పొరేట్ కే సాత్ కార్పొరేట్ కా వికాస్, అన్న చందంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయనీ. విద్య, వైద్యం వ్యవసాయ రంగాలకు అరకొర నిధులు కేటాయించి నిర్లక్ష్యం చేశారని, ధరల నియంత్రణ, బడ్జెట్ లో ప్రస్తావన లేదని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను తగ్గింపు పై ఆశగా ఎదురుచూసిన మధ్యతరగతి ఉద్యోగులకు నిరాశ ఎదురయిందని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించడానికి, బలహీన వర్గాలకు ఉపశమనం కలిగించేలా బడ్జెట్లో నిర్మాణాత్మక సంస్కరణలు లేవని తెలిపారు. దేశ ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించిందన్నారు.
దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పృహల్లో ఉన్నారని వారి అభివృద్ధికి ఎలాంటి చర్యలు లేవన్నారు. సామాజిక భద్రతలో భాగంగా నాటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగిం ది కొత్తగా విబిజి రాంజీ పథకాన్ని తీసుకొచ్చిందని బడ్జెట్లో ఈ పథకానికి తగినంత నిధులు కేటాయించలేదన్నారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బడ్జెట్లోప్రతి సంవత్సరం నిధులు కోత పెడుతూ వస్తుంది. దేశవ్యాప్తంగా కూడు, గూడు, గుడ్డ లేని కోట్లాదిమంది ప్రజలు నేటికీ ఉన్నారని వారందరికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మోడీ ప్రభుత్వం పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపాదన మొత్తం కూడా సంపన్నులకు, కార్పొరేట్లకు పప్పు బెల్లాల్ల దోచిపెడుతుంది. 11 సంవత్సరాల పాలనలో విద్యను వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.
వేతన జీవులకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ ఎదురయింది.
అవినీతిని నిరోధించామని చెబుతున్నప్పటికీ దేశంలో ప్రభుత్వ గణాంకాలే అవినీతి పెరిగిందని ఉదాహ రిస్తున్నాయన్నారు. మోడీ పాలన దేశ ప్రజలకు స్వర్ణ యుగం కాదని దేశాన్ని దివాలా తీయించిన యుగమని అభివర్ణించారు. ఉత్పాదక ఉత్పత్తి రంగాలు వ్యవసాయ కార్మిక రంగాలకు ఈ బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించలేదన్నారు.

**కేంద్ర బడ్జెట్లో జిల్లాకు మొండిచేయి...**
బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా ఉండి కూడా ఈ బడ్జెట్లో కరీంనగర్కు నిధులు తీసుకురావడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. కొత్త రైల్వే లైన్లకు నిధులు లేవు, జిల్లాలో ఎక్స్ప్రెస్ రైళ్ల హాల్టింగులు లేవు. ట్రిబుల్ ఐటీ ఊసే లేదు. ఉపాధి కల్పనకు కొత్తగా జిల్లాకు ఒక్క పరిశ్రమ రాలేదన్నారు.

# రెవెన్యూ క్లినిక్ అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టండి..

**అర్జీదారుల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి..**

**జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 211 అర్జీలు..**

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,ఫిబ్రవరి2(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ ద్వారా అందుతున్న అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో కలిసి రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. నాన్ రెవెన్యూ కింద మొత్తం 136 అర్జీలు రాగా వీటిలో పురపాలక శాఖకు 36, పోలీసు శాఖకు 21, పంచాయతీరాజ్‌కు 20 అర్జీలు ఉన్నాయి. డీఆర్డీఏకు 10, గృహ నిర్మాణానికి 6 అర్జీలు రాగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, ఆరోగ్య శాఖకు అయిదు చొప్పున, పౌర సరఫరాలు, ఉపాధికల్పన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు మూడు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, విద్యుత్, అడవులు, ఇరిగేషన్, మైన్స్, టూరిజం, ఖజానా శాఖలకు రెండు చొప్పున, సీపీవో, విద్య, గ్రౌండ్ వాటర్, ఐసీడీఎస్, మార్కెటింగ్, గ్రామీణ నీటి సరఫరా, నైపుణ్యాభివృద్ధి, సాంఘిక సంక్షేమం, సాంకేతిక విద్య, గ్రంథాలయ శాఖలకు ఒకటి చొప్పున అర్జీలు ఉన్నాయి. రెవెన్యూ క్లినిక్ ద్వారా 75 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని, ఈ కార్యక్రమం అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వీసీపీ కె.వెంకటేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్రపతి పాలన

# విధించాలనడం రాజకీయ కుట్రే



**అమరావతి, ఫిబ్రవరి 2(నినాదం):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్.. రాజకీయ ఆయుధాలుగా ప్రతీకారం, గూండాయిజం, నేరపూరిత కుట్రలనే ఉపయోగిస్తున్నారని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని చెబుతున్న జగన్, ఆయన అనుచరులు.. రాష్ట్రంలో ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించాలని మాట్లాడటం పూర్తిగా రాజకీయ కుట్రేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అశాంతి, నేర కార్యకలాపాలకు జగన్, ఆయన అనుచరులే ప్రధాన సృష్టికర్తలని యనమల ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతీకార రాజకీయాలతో ప్రత్యర్థులను అణచి వేసేందుకు ఇలాంటి చర్యలే చేపట్టిందని గుర్తు చేశారు. అధికారం కోల్పోయాక కూడా అదే విధమైన నేర రాజకీయాలను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై జగన్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని, విధ్వంసకర రాజకీయాలకు ఆయనే మూల కారణమని వ్యాఖ్యానించారు. శాసనసభ లోపల, వెలుపల.. సీఎం చంద్రబాబుపై జగన్ అనుచరులు అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తున్నారని అయ్యారు. ప్రజలచే ఎన్నికోబడిన నాయకుడిగా ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే ధైర్యం జగన్‌కు లేదని యనమల ఎద్దేవా చేశారు. శాంతిభద్రతలు విఫలమయ్యాయని తప్పుడు ప్రచారం చేస్తూ, బలవంతంగా అధికార పీఠాన్ని చేజిక్కించుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు యనమల. వైసీపీ వర్గ రాజకీయ ప్రవర్తన.. రాష్ట్రాన్ని మాఫియా కార్యకలాపాలకు కేంద్రంగా మార్చే ప్రమాదముందన్నారు. జగన్ రాజకీయాల్లోని నీచత్వాన్ని ప్రజలు గమనించాలని యనమల రామకృష్ణుడు సూచించారు.

# ప్రజాగ్రహంతోనే అంబటి రాంబాబుపై దాడి

**వంగవీటి రంగాతో అంబటికి పోలికా**

**మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు**



**విజయవాడ, ఫిబ్రవరి 2 (నినాదం):** ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టుపట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డుపక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి అంటూ ÷ర్ అయ్యారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు. కులానికి అంటగట్టి రాజకీయ లబ్ది పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ చీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతిని నిలపాలన్నదే లక్ష్యంగా జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర ÷ర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన మాపై దాడులు, అరెస్టులు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యారు.. ఏం మేం బీసీలం కాదా' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# వైకాపా గుర్తింపు రద్ద చేయాల్సిందే

**ఎన్నికల సంఘానికి లేఖ రాస్తానన్న గంటా**



**విశాఖపట్నం,ఫిబ్రవరి2(నినాదం):** భవిష్యత్ తరాలు ఆందోళన చెందేలా వైకాపా నేతలు వ్యవహరిస్తున్నారని టిడిపి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రులు అంబటి రాంబాబు అసభ్య వ్యాఖ్యల నేపథ్యంలో విశాఖలో గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌తో పాటు వైకాపా నేతలు అంబటి రాంబాబు, కొడాలి నాని, పేర్ని నాని, జోగి రమేశ్, రోజా చేసిన మురికి వ్యాఖ్యల వీడియోలను ఆయన ప్రదర్శించారు. నాలుగు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబును ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజల్లో ఆగ్రహం ఉంటుందని గంటా శ్రీనివాసరావు అన్నారు. వైకాపా హయాంలో ఆయన్ను విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో ఘోరంగా అడ్డుకున్నారని చెప్పారు. ఉనికిని కాపాడుకునేందుకు ఆ పార్టీ యత్నిస్తోందని.. పైగా కులాలను ఆపాదిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. అసెంబ్లీలో వైఎస్ఆర్ సైతం క్షమాపణ చెప్పిన ఘటనలు చూశామన్నారు.

# ముఖ్యమంత్రిని దూషించడం సరికాదు

**అంబటి వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి వర్మ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2(నినాదం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని తిట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని, రాజకీయాల్లో నైతిక విలువలకు పూర్తి వ్యతిరేకమని విమర్శించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని సోమావరం నాడిక్కడ మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు కేంద్ర హోంమంత్రిని కలవవచ్చన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేత చేసిన అసభ్య వ్యాఖ్యల కారణంగా రాష్ట్ర కూటమి నేతలు వ్యతిరేకత వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని రాష్ట్రపతి, హోంమంత్రిని కలవాలనుకోవడం వైసీపీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని శ్రీనివాస్ వర్మ అన్నారు. గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైన వైసీపీకి.. ప్రతిపక్ష హోదా లేదని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం మంచిది కాదన్నారు. గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని ఆయన సూచించారు. ఏపీలో వైసీపీ ఆవిర్భావం కావడం రాష్ట్ర ప్రజల కర్మ అని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులను దూషించడం మంచిది కాదన్నారు శ్రీనివాస్ వర్మ. కొడాలి నాని, అప్పలరాజు, అంబటి రాంబాబు లాంటివారు దూషణలు చేస్తున్నా.. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న జగన్ ఇలా మాట్లాడొద్దని చెప్పిన సందర్భాలు లేవని పేర్కొన్నారు. భార్యాబిడ్డలను తిడుతుంటే జగన్ మోహన్ రెడ్డి ఆనందపడిన తీరును అందరూ చూశారని మంత్రి శ్రీనివాస్ వర్మ చెప్పుకొచ్చారు.

# బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి కృషి

**-పిల్లల బంగారు భవిష్యత్తుకు చేయీచేయి కలుపుదాం**

**-కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, ఫిబ్రవరి 2(నినాదం):** బాల్య వివాహ రహిత జిల్లాగా ఎన్‌టీఆర్ జిల్లాను తీర్చిదిద్ది, ఆదర్శంగా నిలపడంలో ప్రతిఒక్కరూ చేయీచేయి కలపాలని, పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు నిబద్ధతతో కృషిచేయాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వాసవ్య మహిళా మండలి బాల్య వివాహ విముక్తి రథాన్ని కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకం చేసి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా వాసవ్య మహిళా మండలి ఓ మంచి కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. వసుధైవ కుటుంబంలో భాగమైన మనందరం బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, బాల్య వివాహాలు జరక్కుండా కలిసికట్టుగా కృషిచేయాల్సి ఉందన్నారు. చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటిస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గళమెత్తాల్సిన అవసరముందన్నారు. ఈ ప్రచార రథం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ (1098), ఉమెన్ హెల్ప్‌లైన్ (181) కూడా అందుబాటులో ఉన్నాయని.. ఎవరైనా ఈ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చన్నారు. ఈ ప్రచార రథం ద్వారా బాల్య వివాహాలపై అవగాహన కల్పించడంతో పాటు లక్ష మందికి పైగా ప్రజల నుంచి సంతకాలు సేకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ వాసవ్య మహిళా మండలి బృందానికి సూచించారు. కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ డా. బి.కీర్తి, ప్రాజెక్టు డైరెక్టర్ రామానుజయ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, డీసీపీయూ ఎం.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లండన్ చేరుకున్న మంత్రి నారాయణ

**అమరావతి కోసం పలు ప్రాజెక్టుల అధ్యయనం**

**అమరావతి,ఫిబ్రవరి2(నినాదం):** రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా పలు ప్రాజెక్టులను అధ్యయనం చేసేందుకు గానూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ బృందం లండన్ చేరుకుంది. ఈ పర్యటనలో భాగంగా అక్కడ పలు కీలక ప్రాజెక్టులను పరిశీలించి, అమరావతిలో అమలు చేయగలిగే ఆధునిక పట్టణ ప్రణాళిక, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటి అంశాలపై నారాయణ బృందం అధ్యయనం చేయనుంది. లండన్ కాలమానం ప్రకారం.. ఉదయం 11:00 గంటలకు లండన్ సిటీ కార్పొరేషన్ ఎ÷–లానింగ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ గ్విన్ రిచర్డ్స్‌తో మంత్రి సమావేశం కానున్నారు. ఈ భేటీలో అమరావతి అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు, అంతర్జాతీయ సహకార అవకాశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే మధ్యాహ్నం 1:30 గంటలకు బెటర్సీ పవర్ స్టేషన్‌ను నారాయణ బృందం సందర్శించనుంది. అనంతరం థేమ్స్ రివర్ ఫ్రంట్ ప్రాంతాన్ని పరిశీలించనుంది. సాయంత్రం 4:30 గంటలకు లండన్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి.. అక్కడి బ్రిడ్జ్, సరౌండింగ్ ఏరియాల అభివృద్ధి, ట్రాన్స్‌పోర్ట్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను అధ్యయనం చేయనుంది. బృందంలో మంత్రి నారాయణతో పాటు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాస్‌లు ఉన్నారు. ఈ పర్యటన ద్వారా అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఆధునిక ఆలోచనలు, టెక్నాలజీలు సేకరించడమే లక్ష్యమని తెలుస్తోంది. ఈ నెల 2, 3 తేదీల్లో లండన్‌లో.. 4, 5 తేదీల్లో దోహాలో ఈ బృందం పర్యటించనుంది.

# రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

**అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు**

**ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు**

**లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది**

**అందుకే ఫ్రస్టేషన్‌లో నానా యాగీ చేసే ప్రయత్నాలు**

**వైకాపా కుట్రలతో టిడిపి నేతలు జాగ్రత్తగా ఉండాల్సిందే**

**పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్**



**అమరావతి,ఫిబ్రవరి2(నినాదం):** రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదెపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికి.. మనకి తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నది మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదెపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ÷ాజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కన పెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాత రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ ప్రక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం, వారికి సాధికారిత కల్పించటమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని తెలిపారు. పాలనలో పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పాలన తమ లక్ష్యాలని స్పష్టం చేశారు. వైసీపీ నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతోనే ఆ పార్టీ నాయకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో తెదెపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని గ్రానైట్ ఫ్యాక్టరీలో ఘోరం

**గ్రానైట్ బండ తగిలి కార్మికుడు మృతి**

**కర్నూలు, ఫిబ్రవరి 2(నినాదం):** కర్నూలు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఆదోని డివిజన్ కపటి గ్రామ శివారులోని ఒక గ్రానైట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం.. ఓ వలస కూలీ ప్రాణాన్ని బలిగొంది. గ్రానైట్ ఫ్యాక్టరీలో పనులు జరుగుతున్న సమయంలో అనుకోని రీతిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో గ్రానైట్ రాళ్లను ప్రాసెస్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ భారీ రాతి బండ ఒక్కసారిగా ఎగిరి కార్మికుడిపై పడింది. బండరాయి బలంగా తగలడంతో ఆ కార్మికుడు తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలాడు. మృతిచెందిన కార్మికుడిని రాజమాల్‌గా గుర్తించారు. ఆయన ఉపాధి కోసం పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన వలస కార్మికుడని సహచర కార్మికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఆదోని రూరల్ పోలీసులు.. తక్షణమే ఫ్యాక్టరీకి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫ్యాక్టరీలో రక్షణ చర్యలు లోపించాయా లేదా అనే కోణంలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఈ సమాచారాన్ని అందించారు. ఫ్యాక్టరీలు, మైనింగ్ ప్రాంతాల్లో కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రాణాలు పోతున్నాయని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

### బంగ్లా చెరనుంచి

# బయటపడ్డ మత్స్యకారులు

**విశాఖపట్టణం,ఫిబ్రవరి2(నినాదం):** సముద్రంలో వేటకు వెళ్లి బంగ్లాదేశ్ తీర ప్రాంతంలో పొరపాటున ప్రవేశించి గత ఏడాది అక్టోబర్‌లో అరెస్ట్ కాబడి, దాదాపు నాలుగు మాసాల పాటు బంగ్లాదేశ్ జైలులో ఉన్న 9 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో స్థానిక ఫిషింగ్ హార్బర్ కు వీరంతా చేరుకున్నారు. ఈ మత్స్యకారులంతా విజయనగరం జిల్లాకు చెందినవారు. ఆర్డీవో ఎస్.సుధాకర్, ఫిషరీస్ డిపా÷–టం÷–మెంట్ జాయింట్ డైరెక్టర్ ఎస్. లక్ష్మణరావు, ఎపి మెకనైజ్ బోటు అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు, చీకటి రమేష్, గరికిన రవి, తదితరులు కలిసి తీర ప్రాంతానికి చేరుకున్న మత్స్యకారులకు స్వాగతం పలికి వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో పులి సంచారం కలకలం

**కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ప్రచారం**

**తొర్రేడులో పులిజాడతో ప్రజల భయాందోళన**

**అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల హెచ్చరిక**

**పులిని పట్టుకునేందుకు బోను, సిసి కెమెరాల ఏర్పాటు**



**రాజమహేంద్రవరం,ఫిబ్రవరి2(నినాదం):** రాజమహేంద్రవరం మండలంలోని తొర్రేడులో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పెద్దపులి దాడిలో మృతి చెందిన రెండు ఆవులు, దూడ కళేబరాలను వారు గుర్తించారు. పెద్దపులిని పట్టుకునేందుకు తొర్రేడు తోటల్లో పులిబోను, ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం రూరల్, కోరుకొండ, సీతానగరం మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు డీఈవో సోమవారం సెలవు ప్రకటించారు. పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని ప్రజల్ని, పర్యాటకుల్ని అధికారులు అప్రమత్తం చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి రెండు పెద్ద పులులు జనారణ్యంలోకి వచ్చినట్లు అటవీ అధికారులు భావిస్తున్నారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పులుల సంచారం కలకలం రేపుతున్నాయి. తెలంగాణాతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పులుల సంచారం ఎక్కువైపోయింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుంచి తెలుగు రాష్ట్రాల్లోకి వచ్చిన పులులు అలజడి సృష్టిస్తున్నాయి. మొన్నటి వరకు ఏలూరు జిల్లా ఏజెన్సీని వణికించిన పెద్దపులి ఇప్పుడు తూర్పు గోదావరిలోకి ప్రవేశించింది. నిన్న రాజమహేంద్రవరం రూరల్ తొర్రేడులో పశువులపై దాడి చేసి చంపేసింది. పులి దాడిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మీడియా సమావేశం నిర్వహిస్తుండగా.. వారి వెనకాలే పులి కనిపించింది. పులి సంచారం నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు రాజమండ్రి రూరల్, కోరుకుంట్ల, సీతానగరం మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. పిల్లల్ని బయటకు వెళ్లనీయకుండా జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించింది. ఇక నెల్లూరు జిల్లా దత్తలూరు మండలం నందిపాడులోనూ పెద్దపులి కలకలం సృష్టిస్తోంది. రేమాను కుంట వద్ద స్థానికులకు పెద్దపులి కనిపించింది. దీంతో ఉదయగిరి పరిసర ప్రాంతాలవారు భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెద్దపులి సంచారం.. జనాలతో పాటు ఫారెస్ట్ అధికారుల కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. 15 రోజులుగా ఫారెస్ట్ అధికారులు పెద్దపులిని పట్టుకోవటానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ లాభం లేకుండా పోయింది. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి ఆ పెద్దపులి వచ్చినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. ఈ పెద్దపులి యాదాద్రి భువనగిరితో పాటు సిద్ధిపేట జిల్లా సరిహద్దులోనూ సంచరిస్తోంది. ఇక హైదరాబాద్ శివారు ప్రాంతంలోనూ ఓ పెద్దపులి తిరుగుతున్నట్లు సమాచారం.

# మసిపూసి మారేడుకాయ !

సంపాదకీయం

మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యునులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేవిమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేత్రుత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస' నిర్ధాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం, ఫైనాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేవి కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి ఆర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

# ప్రాచీన భారతీయ ఆర్థిక నీతి!

## ప్రజా సంక్షేమమే పాలకుడి పరమావధి

భారతదేశపు ప్రాచీన ఆర్థిక మరియు పరిపాలనా చరిత్రను పరిశీలిస్తే, పన్నుల వసూలు మరియు ప్రజా సంక్షేమంపై మన పూర్వీకులు ఎంతటి అద్భుతమైన శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉన్నారో స్పష్టమవుతుంది. ముఖ్యంగా క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దానికి చెందిన మౌర్య సామ్రాజ్య మహామంత్రి చాణక్యుడి 'అర్థ శాస్త్రం'లో పేర్కొన్న సూత్రాలు నేటి ఆధునిక ఆర్థిక వ్యవస్థలకు కూడా మార్గదర్శకాలుగా నిలుస్తాయి. చాణక్యుడు తన గ్రంథంలో 'ప్రజా సుఖే సుఖం రాజ్య' అని చెప్పడం ద్వారా, పాలన యొక్క ప్రాథమిక లక్ష్యం పాలకుడి వ్యక్తిగత వైభవం కాదని, ప్రజల సుఖశాంతులేనని చాటి చెప్పారు. ఆయన ప్రతిపాదించిన 'తేనెటీగ సూత్రం' పన్నుల వసూలులో ఉండాల్సిన సున్నితత్వాన్ని వివరిస్తుంది. తేనెటీగ పువ్వుకు ఎటువంటి నొప్పి కలిగించకుండా, దాని సహజత్వాన్ని దెబ్బతీయకుండా మకరందాన్ని సేకరించి ఎలాగైతే తేనెను సమకూరుస్తుందో, ప్రభుత్వం కూడా ప్రజల ఆర్థిక స్థితిగతులను పీడించకుండా పన్నులు వసూలు చేయాలని ఆయన సూచించారు.

చాణక్యుడి పన్ను విధానం ఆశ్చర్యకరంగా ఆధునిక కాలపు ప్రగతిశీల పన్ను విధానాన్ని పోలి ఉంటుంది. ప్రజల చెల్లింపు సామర్థ్యాన్ని బట్టి పన్నులు ఉండాలని, స్పష్టమైన సమయపాలన మరియు స్థిరమైన రేట్లు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఇది పన్ను వసూలులో గందరగోళాన్ని మరియు వేధింపులను అరికడుతుంది. ముఖ్యంగా తక్కువ ఆదాయం ఉన్న రైతుల పట్ల ఆయన కరుణా దృక్పథాన్ని ప్రదర్శించారు. కొత్తగా సాగు మొదలుపెట్టిన వారికి లేదా ఆర్థికంగా వెనుకబడిన వారికి పన్ను మినహాయింపులు ఇవ్వాలని ఆయన చేసిన సూచన నేటికీ ఆచరణీయమైనది. అదే సమయంలో విలాస వస్తువులపై అధిక పన్నులు, నిత్యావసర వస్తువులపై తక్కువ పన్నులు ఉండాలని చెప్పడం ద్వారా సామాజిక న్యాయాన్ని ఆర్థిక వ్యవస్థలో భాగం చేశారు. వసూలు చేసిన పన్నును ప్రభుత్వం తన వ్యక్తిగత విలాసాల కోసం కాకుండా, ప్రజా రక్షణ, మౌలిక సదుపాయాల కల్పన మరియు సామాజిక సంక్షేమం కోసం మాత్రమే వినియోగించాలని చాణక్యుడు గట్టిగా నొక్కి చెప్పారు.

భారతీయ సంస్కృతిలో ఆదాయంలో ఆరో వంతు (1/6) పన్నుగా చెల్లించడం అనేది ఒక ధర్మంగా భావించబడేది. దీనిని 'భాగ' అని పిలిచేవారు. మార్కండేయ పురాణంలోని ఒక కథ ప్రకారం, పన్ను చెల్లించే ప్రతి పౌరుడికి ప్రభుత్వం నుండి రక్షణ మరియు న్యాయం పొందే పూర్తి హక్కు ఉంటుంది. ఒక సామాన్యుడు పాలకుడిని ప్రశ్నిస్తూ, "మేము మా ఆదాయంలో ఆరో వంతు మీకు సమర్పిస్తున్నప్పుడు మమ్మల్ని రక్షించడం మీ కనీస బాధ్యత" అని గుర్తు చేయడం ద్వారా ప్రాచీన భారతదేశంలో పాలకుడి బాధ్యత ఎంతటిదో అర్థమవుతుంది. దక్షిణ భారతదేశంలోని చోళ రాజుల శాసనాల్లో కూడా 'కడమై' అనే భూమి శిస్తు ఇదే నిష్పత్తిలో ఉండేదని చరిత్ర చెబుతోంది. క్రీస్తుశకం 850 నుండి 1279 వరకు వెలువడిన అనేక శిలాశాసనాలు మరియు రాగిరేకులు ఈ పద్ధతిని ధ్రువీకరిస్తున్నాయి.

ఆధ్యాత్మిక కోణంలో చూస్తే, ఆది శంకరాచార్యులు ధనాన్ని 'లక్ష్మీ దేవి'గా, ఒక పవిత్రమైన శక్తిగా భావించాలని, దానిని లోభత్వం కోసం కాకుండా లోక కల్యాణం కోసం వినియోగించాలని బోధించారు. మన దేశంలో కర్ణుడు, హరిశ్చంద్రుడు, శిబి వంటి వారిని గొప్ప దాతలుగా కొలవడం వెనుక ఉద్దేశ్యం సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఉన్నతమైన ఉద్దేశ్యమే. మహాభారతంలోని శాంతి పర్వంలో భీష్ముడు ధర్మరాజుకు చేసిన బోధనలు ఈ ఆర్థిక నీతికి పరిపూర్ణతను ఇస్తాయి. అంపశయ్యపై ఉన్న భీష్ముడు 'ఆవు పాలు' అనే అద్భుతమైన ఉదాహరణను ఇచ్చారు. ఆవును ప్రేమిస్తూ, జాగ్రత్తగా పాలు పితికితే అది పాలను ఇస్తూనే ఆరోగ్యంగా ఉంటుంది. కానీ అతిగా పితికితే అది పాలు ఇవ్వకపోగా ప్రాణాపాయ స్థితికి చేరుకుంటుంది. అదే విధంగా ప్రభుత్వం పౌరులను అధిక పన్నులతో పీడిస్తే ఉత్పత్తి దెబ్బతిని, చివరకు రాజ్య ఆదాయమే తగ్గిపోతుంది.

అయితే, నేటి కేంద్ర ప్రభుత్వ పోకడలను పరిశీలిస్తే ప్రాచీన ధర్మాలకు, ఆధునిక ఆచరణకు మధ్య అగాధం స్పష్టంగా కనిపిస్తోంది. చాణక్యుడు పాలకుల వ్యక్తిగత వైభవం కోసం లేదా ఆర్భాటపు స్మారక చిహ్నాల కోసం ప్రజాధనాన్ని వెచ్చించవద్దని హెచ్చరించినప్పటికీ, నేడు వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భారీ ప్రాజెక్టులు, సెంట్రల్ విస్టా వంటి ప్రతిష్టాత్మక నిర్మాణాలు సామాన్యుడిపై భారంగా మారుతున్నాయి. ఒకవైపు నిత్యావసర వస్తువులపై జీఎస్టీ వంటి పన్నుల భారం సామాన్య గృహస్థుడి నడ్డి విరుస్తుంటే, మరోవైపు ఆ సొమ్మును తక్షణ ప్రజా అవసరాలైన వైద్యం, విద్య కంటే కూడా ఆడంబరమైన ప్రాజెక్టులకు మళ్లించడం 'తేనెటీగ సూత్రానికి' పూర్తిగా విరుద్ధం. భీష్ముడు హెచ్చరించినట్లుగా, పౌరులను పన్నులతో అతిగా పిండటం వల్ల ఆర్థిక వ్యవస్థలో కొనుగోలు శక్తి క్షీణించి, అది దీర్ఘకాలంలో దేశ ప్రగతికే గొడ్డలిపెట్టుగా మారుతోంది. ఆడంబరపు ప్రాజెక్టుల ద్వారా పాలకుల ప్రతిష్టను పెంచుకోవడం కంటే, సామాన్యుడి కళ్లలో ఆనందం చూడటమే నిజమైన రాజధర్మమని మన ప్రాచీన ఆర్థిక చరిత్ర గుర్తుచేస్తోంది.

**వెంకగారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**



# ముద్రణా యంత్ర ఆవిష్కర్త గ్యూటెన్ బర్గ్

**ఫిబ్రవరి 3...జోహన్ గ్యూటెన్ బర్గ్ జయంతి**

మానవ చరిత్రలో జరిగిన అనేక ఆవిర్భావాల్లో ప్రజల జీవన సరళినే కాకుండా మనసుల్ని, హృదయాల్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. ఒక్క ముద్రణ విధానమే అని చెప్పవచ్చు. ముద్రణా విధానమే లేకుంటే మానవాళి ప్రగతి సాధ్యం అయ్యేది కాదు. జూలియస్ సీజర్ అలెగ్జాండ్రియా నగరాన్ని ముట్టడించినపుడు అక్కడ ఉన్న గ్రంథాలయం కొంత వరకు ధ్వంసం అయినది. క్రీ.శ 390 లో థియోఫిలస్ అనే క్రైస్తవ మత గురువు ఇక్కడి నుంచి కొన్ని పుస్తకాలను తరలించాడు. క్రీ.శ 642 లో మహమ్మదీయులు ఈ నగరం పై దండెత్తి వచ్చినపుడు కాలిఫ్ ఉమర్ గ్రంథాలయం కాల్చివేయమని సైనికులను ఆజ్ఞాపించాడు. సుమారు 4 లక్షల పుస్తకాలు మానవుని తెలివి తక్కువ తనానికి, ప్రతీకార వాంఛలకు బలైపోయాయి. ప్రాచీన సాహిత్య గ్రంథాలూ, జానపద గాథలూ, తరగని విజ్ఞాన సంపదా వాటిలో నిక్షిప్తంగా ఉండేవి. అవన్నీ రాత, బానిసల, పండితుల చేత చేతితో రాయబడ్డవే. ఒక పెద్ద గ్రంథాలయం నాశనం కావడంతో కళలకు, సాహిత్యానికి, వేదాంత విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన అపార జ్ఞాన నిధి తరువాతి తరాలకు శాశ్వతంగా దూరమైంది. కానీ ఇలాంటి దుర్ఘటన ప్రపంచంలో మరెన్నడూ సంభవించ లేదు. లండన్ లోని బ్రిటిష్ మ్యూజియం, వాషింగ్టన్ లైబ్రరీ కాంగ్రెస్, పారిస్ లోని "బిబ్లియోథెక్ నేషనేల్ " సంపూర్ణంగా దగ్ధమైపోయినప్పటికీ, వాటి ప్రతులు ఇతరదేశాల లైబ్రరీల్లో నేడు లభ్యమవుతున్నాయి.కాగితం తయారు చేయటానికీ, ముద్రణ విధానం ప్రవేశ పెట్టడానికీ శ్రీకారం చుట్టింది చైనీయులే, చైనా భాషకు సంబంధించిన సంకేతాలను కొయ్యపై చెక్కి, సక్రమంగా అమర్చి, వాటికి సిరా పూసి కాగితాలపై ఒత్తడంతో వాళ్ళ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. చైనా లిపిలో అక్షరాలుండవు. శబ్దానికి సంబంధించిన మాత్రా కాలాలకు (syllables) సంకేతాలుంటాయి. విడిగా ఉండే అచ్చులతో ముద్రించే విధానం చైనాలో 13 వ శతాబ్దంలోనూ, కొరియాలో 14 వ శతాబ్దంలోనూ ప్రారంభమైంది. అనేక శతాబ్దాలుగా దూర ప్రాచ్య దేశాల్లో బొమ్మలను ముద్రించే పద్ధతి నుంచి ఈ విధానం రూపొందిందని చెప్పవచ్చు. అచ్చుల సహాయంతో అక్షరాలను ముద్రించే విధానం ఈ నేపథ్యంలో ప్రారంభమైంది. ఐరోపాలో కూడా ముద్రణ మొదట్లో బొమ్మలతోనే ప్రారంభమైంది. కొయ్య దిమ్మలతో పటాలను చెక్కే వారు. పశ్చిమ ఐరోపాలో కొందరు కొయ్య లేదా లోహంతో అక్షరాల అచ్చులను తయారుచేసి, ముద్రించటానికి అనుకూలంగా వాటిని పదాలుగానూ, వాక్యాలుగానూ మార్చి ముద్రించాలని ప్రయత్నించారు. దీనికి కావలసిన కాగితం తయారీ అరబ్బుల పుణ్యమా అని చైనా నుంచి ఐరోపా ఖండానికి తీసుకు రాబడి అందరికీ లభ్యంగా ఉండేది. చేతితో రాతల తయారీలు ఆశ్రమాల లోని సన్యాసులకు, మత గురువులకు, చర్చి అధికారులకు, విశ్వ విద్యాలయాల్లో ఆచార్యులకు మాత్రమే అందుబాటులో ఉండేవి. అచ్చుల సహాయంతో అక్షరాలను ముద్రించే విధానం ఈ నేపథ్యంలో ప్రారంభమైనదని చెప్పవచ్చు. అక్షరాలను కచ్చితంగా ఏర్పరిచే అచ్చులను తయారుచేసే సాధనాన్ని కూడా ఆయనే కనుగొన్నాడు. అచ్చులన్నిటికీ ఒకే పరిమాణంలో సిరా పూయటానికి మరో సాధనాన్ని, కావససినంత ఒత్తిడిని మాత్రమే కలగజేసే ఒత్తుడు యంత్రాన్నీ తయారు చేశాకనే అతడు ముద్రణకు పూనుకున్నాడు. వీటి నిర్మాణానికి అయన ఎంతో శ్రమ పడ్డాడు. తొలిసారిగా ఒక పాత జర్మన్ పద్యాన్ని ముద్రించి చూశాడు. ఇది తృప్తి కరంగా వుండటంతో లాటిన్ భాషలో బైబిల్ మొత్తాన్ని ముద్రించటానికి సాహసించాడు. ఒక పేజీకి 42 గీతలు చొప్పున 1282 పేజీలు గల ఆ గ్రంథాన్ని సరైన సదుపాయాలు లేని చిన్న సంస్థ ముద్రించటానికి పూను కోవటం నిజంగా సాహసమే! అనేక సంవత్సరాలు శ్రమించి అతడీ బృహత్కార్యాన్ని 1456 లో పూర్తి చేశాడు. పని పూర్తయ్యే సరికి అతనివద్ద చిల్లిగవ్వ కూడా మిగలలేదు. ఇంత వరకు డబ్బు సమకూరుస్తూ వచ్చిన అతని భాగస్వామి తన వాటా వెంటనే యిచ్చివేయమని పట్టు బట్టాడు. గత్యంతరం లేక ఇంటినీ, వర్క్ షాప్ నీ, ముద్రించిన ప్రతులనూ గ్యూటెన్ బర్గ్ వదిలి వెళ్ళాల్సి వచ్చింది. అతని శేష జీవితం ఎలా గడిచిందో తెలియదు కానీ పదేళ్ళ తరువాత ఓ చర్చి అధికారి తన ఇంట్లో ప్రశాంతంగా జీవితం గడపాలని గ్యూటెన్ బర్గ్ ని ప్రార్థించగా, అతడక్కడే వుండి రెండేళ్ళలో శాశ్వతంగా కన్ను మూశాడు.

# నిశ్శబ్ద సేవకులు: భారత ఆరోగ్య వ్యవస్థను మోస్తున్న మహిళా వైద్యులు

**ఫిబ్రవరి 3...జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం**

వైద్యం మానవ సమాజంలో అత్యంత విశ్వసనీయమైన సేవా రంగం. ప్రాణాన్ని కాపాడే ఈ వృత్తిలో సేవా దృక్పథం ఎంత ముఖ్యమో, సానుభూతి కూడా అంతే కీలకం. ఆ సానుభూతికి సహజ ప్రతిరూపంగా నిలిచింది మహిళా వైద్యుల పాత్ర. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 3న జాతీయ మహిళా వైద్యుల దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉన్న ఆలోచన కేవలం గౌరవ ప్రదర్శన మాత్రమే కాదు; భారత ఆరోగ్య వ్యవస్థలో మహిళల కృషిని గుర్తించి, వారి సేవలకు సామాజిక గుర్తింపును పెంపొందించడమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ రోజు ప్రపంచంలో తొలి మహిళా వైద్యురాలిగా గుర్తింపు పొందిన డాక్టర్ ఎలిజబెత్ బ్లాక్‌వెల్ జన్మదినం కావడం కూడా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.

భారత సమాజంలో మహిళలకు విద్య, వృత్తి స్వేచ్ఛ లభించని కాలంలో వైద్య రంగంలోకి మహిళలు అడుగు పెట్టడం ఒక విప్లవాత్మక పరిణామం. 19వ శతాబ్దం చివర్లో ఆనంది గోపాల్ జోషి, కడంబినీ గంగూలీ వంటి మహిళలు వైద్య విద్యను అభ్యసించడం అప్పటి సామాజిక నిర్మాణానికి పెద్ద సవాలుగా నిలిచింది. అప్పటి నుండి నేటి ఆధునిక వైద్య వ్యవస్థ వరకు మహిళా వైద్యుల ప్రయాణం అనేక పోరాటాలు, త్యాగాలతో నిండి ఉంది. ఈ చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే, మహిళా వైద్యుల దినోత్సవం ఒక స్మరణా దినం మాత్రమే కాదు; ఒక సామాజిక మార్పు ప్రయాణానికి గుర్తుగా నిలుస్తుంది.

నేటి భారతదేశ వైద్య రంగంలో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగింది. నేషనల్ మెడికల్ కమిషన్ గణాంకాల ప్రకారం, మెడికల్ అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చేరుతున్న విద్యార్థుల్లో సుమారు 48 నుంచి 50 శాతం వరకు మహిళలే ఉన్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఈ సంఖ్య 55 శాతానికి మించి ఉంది. ఇది వైద్య విద్యలో మహిళల ఆసక్తి, ప్రతిభ ఎంతగా పెరిగిందో స్పష్టంగా సూచిస్తుంది. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నివేదికల ప్రకారం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న డాక్టర్లలో మహిళల వాటా గత రెండు దశాబ్దాల్లో దాదాపు రెట్టింపు అయింది. అయితే ఈ సంఖ్యలు ఆశాజనకంగా కనిపించినప్పటికీ, ఉన్నత స్థాయి వైద్య పరిపాలన, నిర్ణయాధికార స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యం ఇంకా పరిమితంగానే ఉంది.

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–5 (NFHS–5) నివేదికలు భారతదేశ ఆరోగ్య సూచికలలో మహిళా వైద్యుల పాత్ర ఎంత కీలకమో వెల్లడిస్తున్నాయి. మాతృ మరణాల రేటు, శిశు మరణాల రేటు తగ్గుదలలో మహిళా వైద్యులు, నర్సులు, ఆశా కార్యకర్తల సమిష్టి కృషి కీలకంగా నిలిచింది. 2000 సంవత్సరంలో ప్రతి లక్ష ప్రసవాలకు 370గా ఉన్న మాతృ మరణాల రేటు, 2019–21 కాలానికి వచ్చేసరికి 97కి తగ్గడం వెనుక మహిళా వైద్యుల నిరంతర సేవలు ప్రధాన కారణంగా పేర్కొన బడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా వైద్యుల లభ్యత పెరిగిన చోట్ల గర్భిణీ సంరక్షణ మెరుగు పడినట్టు ప్రభుత్వ నివేదికలు స్పష్టంగా సూచిస్తున్నాయి. గ్రామీణ భారతంలో మహిళా వైద్యుల అవసరం మరింత ఎక్కువగా ఉంది. సామాజిక సంప్రదాయాల కారణంగా మహిళలు తమ ఆరోగ్య సమస్యలను పురుష వైద్యులతో పంచుకోవడంలో సంకోచించే సందర్భాలు ఇప్పటికీ ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మహిళా వైద్యులు నమ్మకానికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నారు. మాతృ ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, రక్తహీనత నివారణ, బాలికల పోషణ వంటి అంశాల్లో మహిళా వైద్యుల జోక్యం వల్ల ఆరోగ్య అవగాహన గణనీయంగా పెరిగింది. జాతీయ ఆరోగ్య మిషన్ నివేదికలు, మహిళా వైద్యులు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవల వినియోగం అధికంగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాయి.

కరోనా మహమ్మారి కాలం మహిళా వైద్యుల సేవలను దేశం మొత్తం ప్రత్యక్షంగా చూసిన సమయం. ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, కోవిడ్ ఫ్రంట్‌లైన్ వర్కర్లలో దాదాపు 60 శాతం వరకు మహిళలే ఉన్నారు. వైద్యులు, నర్సులు, ల్యాబ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు——ఈ సమస్త వ్యవస్థను నిలబెట్టిన ప్రధాన శక్తి మహిళలే. కుటుంబానికి దూరంగా ఉంటూ, సంక్రమణ భయాన్ని లెక్కచేయకుండా, ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తించిన మహిళా వైద్యులు నిజమైన సేవా స్ఫూర్తికి ప్రతీకలుగా నిలిచారు. అనేక ప్రభుత్వ నివేదికలు ఈ కాలంలో మహిళా వైద్యులు ఎదుర్కొన్న మానసిక ఒత్తిడి, శారీరక ప్రమాదాలు, కుటుంబ విరహ వేదనలను కూడా ప్రస్తావించాయి. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, కోవిడ్ కాలంలో పనిచేసిన మహిళా వైద్యుల్లో సుమారు 35 శాతం మంది తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనయ్యారని, అయినా సేవలో వెనక్కి తగ్గలేదని వెల్లడైంది. ఇది వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనం.అయితే మహిళా వైద్యుల ప్రయాణం సవాళ్ల రహితమని చెప్పలేం. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పని చేస్తున్న మహిళా వైద్యులు అనేక నిర్మాణాత్మక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నీతి ఆయోగ్ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో, పని ప్రదేశాల్లో లింగ వివక్ష, రాత్రి విధుల భద్రత, వృత్తి–కుటుంబ సమతుల్యత వంటి అంశాలు మహిళా వైద్యుల ముందున్న ప్రధాన సవాళ్లుగా పేర్కొనబడ్డాయి. ముఖ్యంగా గర్భధారణ, మాతృత్వ దశలో అనుకూల విధానాలు లేకపోవడం వల్ల కొంతమంది మహిళలు వైద్య వృత్తి నుంచి తాత్కాలికంగా లేదా శాశ్వతంగా తప్పుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ 2022లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, మెడికల్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మహిళల్లో సుమారు 17 నుంచి 20 శాతం మంది వివిధ కారణాలతో యాక్టివ్ ప్రాక్టీస్‌కు దూరమవుతున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

## వృత్తి నిబద్ధతకు నిలువెత్తు

# రూపాలు మహిళా వైద్యులు

**(ఫిబ్రవరి 03న "జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం" సందర్భంగా)**

1849లో అమెరికాలో వైద్య పట్టా పొందిన తొలి మహిళ 'డాక్టర్: ఎలిజబెత్ బ్లాక్‌వెల్' జన్మదినాన్ని పురస్కరించుకుని 2016 నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 03న "జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం (నేషనల్ వూమెన్ ఫిజిషియన్స్ డే)" జరుపుకుంటున్నాం. పవిత్రమైన వైద్య వృత్తి నుండి మహిళలను దూరంగా ఉంచిన అడ్డంకులను ఈ చారిత్రాత్మక సంఘటన బద్దలు కొట్టింది. జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ వేదిక వైద్య రంగంలో మహిళల అంకితభావం, పోరాట పటిమ, కరుణ హృదయాలను హైలైట్ చేస్తుంది, అదే సమయంలో కార్యాలయాల్లో లింగ సమానత్వ సాధన, పౌర సమాజ మద్దతు అవసరాన్ని పరిష్కరించడానికి దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఆసుపత్రులు, క్లినిక్‌లు, వైద్య పరిశోధనా రంగాల్లో అద్భుతమైన నైపుణ్యాలు, సహానుభూతి, రోగుల సంరక్షణ, వృత్తి నిబద్ధత కలిగి తమ జీవితాలను వైద్య రంగానికి అంకితం చేసిన మహిళా వైద్యులు ఎందరో మన ముందు ఉన్నారు.

### వైద్య రంగంలో లింగ అసమానతలు:

జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా మహిళా వైద్యుల నిస్వార్థ సేవలను గుర్తించడం మాత్రమే కాకుండా, లింగ వేతన అంతరాలు, నాయకత్వ బాధ్యతలతో సహా కొనసాగుతున్న పలు అసమానతలను పరిష్కరించడానికి పిలుపునిస్తున్నది. ప్రస్తుతం దాదాపు 35 శాతం మంది వైద్యులు మహిళలు ఉన్నప్పటికీ, వైద్యపరంగా మరింత మెరుగైన లింగ సమానత్వాన్ని కోరుతున్నారు. ఈ రోజు మహిళా వైద్యులు అభివృద్ధి చెందడానికి, ఆవిష్కరణలు చేయడానికి, అడ్డంకులు లేకుండా నడిపించడానికి సమగ్ర వాతావరణాన్ని కూడా కల్పించాల్సి ఉంటుంది. మహిళా ఫిజిషియన్లు రోగులను నయం చేయడమే కాకుండా, రేపటి తరం మహిళా వైద్యులకు స్ఫూర్తినిస్తున్నారు. పౌర సమాజ జీవితాలను మెరుగుపరచడం, రోగులను జాగ్రత్తగా చూసుకోవడం, ఆధునిక వైద్యం యొక్క సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం లాంటి అంశాల్లో వారి నిబద్ధతను అభినందించాలి. దాదాపు మూడింట ఒక వంతు మహిళా వైద్యులందరూ కార్యాలయంలో లైంగిక వేధింపులు, ఎక్కువ మంది లింగ పక్షపాతాన్ని ఎదుర్కొంటున్నారు.

### భారతదేశంలో మహిళా వైద్యులు:


భారతదేశంలో 19వ శతాబ్దం చివరలో పాశ్చాత్య ఆధునిక వైద్యాన్ని మొదటగా అభ్యసించిన డాక్టర్: ఆనందీబాయి జోషి (1886), డాక్టర్: కాదంబినీ గంగూలీ (1886) వంటి మహిళామణులు ఇతర మహిళా వైద్యులకు మార్గదర్శకులుగా ఎదిగారు. ప్రస్తుతం MBBS విద్యార్థులలో దాదాపు 50 శాతం మంది మహిళలు ఉండడం లింగ అంతర నివారణకు గొప్ప సంకేతం. ఎక్కువ మంది మహిళా వైద్యులు ప్రసూతి (60 శాతం), గైనకాలజీ (60 శాతం), పీడియాట్రిక్స్ (58 శాతం), జనరల్ ప్రాక్టీస్ (57 శాతం), పబ్లిక్ హెల్త్ (55 శాతం) రంగాలను ఎంచుకుంటున్నారు, కానీ ఇప్పుడు వారు సూపర్ స్పెషాలిటీల ద్వారా అన్ని రంగాల్లోకి ప్రవేశిస్తున్నారు. సంఖ్య పెరుగుతున్నప్పటికీ, భారతదేశంలోని మొత్తం వైద్యుల్లో 14.2 శాతం మాత్రమే మహిళలు ఉన్నారు. జాతీయ ఆరోగ్య సంస్థలలో నాయకత్వ పాత్రలలో 28 శాతం మాత్రమే మహిళా వైద్యులు నిర్వహిస్తున్నారు. డాక్టర్: ఆనందీబాయి జోషి (మొదటి భారతీయ మహిళా వైద్యులు), డాక్టర్: కేతన్యున్ అర్దేశిర్ దిన్షా (మొదటి మహిళా రేడియోథెరపిస్ట్), డాక్టర్: ఇందిరా హిందూజా (మొదటి టెస్ట్ ట్యూబ్ బేబీని ప్రసవించారు), డాక్టర్: మంజుల అనగాని (లాపరోస్కోపిక్ సర్జన్), డాక్టర్: గగన్‌దీప్ కాంగ్ (రాయల్ సొసైటీ మొదటి మహిళా ఫెలో) వంటి మేటి మహిళా వైద్యులు భారతదేశ వైద్య రంగానికి చారిత్రాత్మక కృషి చేశారు. భారతదేశంలోని మహిళా వైద్యులు నేడు తీవ్రమైన వృత్తి–కుటుంబ సంఘర్షణ, లింగ పక్షపాతం, పరిమిత కార్యాలయ అభద్రత, వివక్షత, వేధింపులు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు.

వైద్యులకు వృత్తి–వ్యక్తిగత జీవన సమతుల్యత, మానసిక ఆరోగ్య మద్దతు అవసరాన్ని గుర్తిద్దాం. ప్రస్తుత పౌర సమాజం, తల్లిదండ్రులు తమ యువ బిడ్డలు, బాలికలను వైద్య రంగంలోకి రావడానికి ప్రోత్సహించాలి. మహిళల వైద్య రంగ ప్రవేశం, సమానత్వ సాధనలకు సహాయపడే ఉద్యమాన్ని ప్రారంభించండి. జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం రోజు మహిళా వైద్యుల అద్భుతమైన విజయాలను కొనియాడడం, సహోద్యోగుల సహాయ పడడం, స్నేహితుల ప్రోత్సాహం అందించడం, కుటుంబ సభ్యుల చేయూత, ఇతర వైద్యుల సహకారం, పౌర సమాజం మద్దతు ఇవ్వడం మన కనీస కర్తవ్యం అని భావిద్దాం.

**డాక్టర్ బుర్ర మధుసూధన్ రెడ్డి**
**9949700037**

# మద్యం తాగుతూ వీటిని తింటున్నారా..?

**ఆల్కహాల్ తాగడం (మద్యపానం) ఆరోగ్యానికి హానికరం.. ఈ విషయం మందుబాబులందరికీ తెలుసు.. మద్యపానం శరీరానికి ప్రమాదకరం.. దీంతో పలు సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు తరచూ హెచ్చరిస్తుంటారు. అయినా.. చాలా మంది వినరు.. మద్యం తాగుతూ ఎంజాయ్ చేస్తుంటారు. అంతేకాకుండా.. మద్యంతోపాటు.. నాన్ వెజ్, నూనె పదార్థాలు -- ఫ్రైలు, కారంగా ఉండే పదార్థాలను తింటుంటారు.. అయితే.. మద్యంతోపాటు.. కొన్ని ఆహారాలు తీసుకోవడం మరింత హానికరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిలో, చాక్లెట్ తీసుకోవడం మరింత భయంకరమైన పరిణామాలకు దారితీస్తుందని పేర్కొంటున్నారు.**



చాలామంది మందుబాబులు మద్యంతో ఏదైనా తినడానికి ఇష్టపడతారు.. కానీ మద్యంతో ఏమి తినాలో, ఏమి తినకూడదో తెలుసుకోవడం ముఖ్యం. మీ డ్రింకింగ్ దినచర్యలో .. మీకు నచ్చిన కొన్ని విషయాలు, పదార్థాలు ఉండవచ్చు.. కానీ వాటిని మద్యంతో తినడం ఆరోగ్యానికి హానికరం. మద్యంతో తినకూడని ఆహారాలు ఏమిటో చూద్దాం..

**మద్యంతోపాటు.. వీటిని తినకండి..**

**చాక్లెట్, స్వీట్లు:** సాధారణంగా చాక్లెట్, స్వీట్లను ఆల్కహాల్ తో కలిపి తినరు. కొంతమంది తమ మత్తును పెంచడానికి చాక్లెట్ తింటారు. అయితే, అలాంటి పొరపాటు ఆరోగ్యానికి హానికరం. చాక్లెట్‌లో కెఫిన్, చక్కెర ఉంటాయి. ఇవి జీర్ణశయాంతర సమస్యలను కలిగిస్తాయి. దీని కారణంగా, మత్తు త్వరగా పెరుగుతుంది.

**వేరుశనగ - బీన్స్:** వేరుశనగ -- బీన్స్ వంటి వాటిని ఆల్కహాల్ తో తీసుకోవడం మంచిది కాదు. కొంతమంది బీన్స్, చిక్‌పీస్, బీన్స్‌లను ఆల్కహాల్ తో తీసుకుంటారు. ఈ ఆహారాలను ఆల్కహాల్ తో తీసుకోవడం వల్ల ఉబ్బరం వస్తుంది. ముఖ్యంగా రెడ్ వైన్ తో బీన్స్‌కు దూరంగా ఉండాలి.

**పిజ్జా -బర్గర్లు:** ప్రజలు పిజ్జా, బర్గర్లు తినడానికి



ఇష్టపడతారు. పిజ్జా తినడం వల్ల కడుపు నిండిపోతుంది. ఇది స్నాక్‌గా కూడా పనిచేస్తుంది. పిండి ఉత్పత్తులను ఆల్కహాల్‌తో తీసుకోవడం కడుపుకు ప్రమాదకరం. ఇది యాసిడ్ రిఫ్లక్స్‌కు దారితీస్తుంది.

బ్రెడ్ - ప్రాసెస్ చేసిన ఆహారాలు: కొంతమంది ఆల్కహాల్ తో శాండ్‌విచ్‌లు లేదా బ్రెడ్ ఫ్రైటర్లు వంటి బ్రెడ్ ఉత్పత్తులను తింటారు. దీనివల్ల గ్యాస్, అజీర్ణం వస్తుంది. ముఖ్యంగా ఆల్కహాల్ తో బ్రెడ్ తింటే, అది కాలేయానికి హానికరమని పేర్కొంటున్నారు.


నూనె పదార్థాలు- నాన్ వెజ్ ఫ్రైలు: మద్యంతో పాటు ఫ్రైలు, కారంగా ఉండే పదార్థాలు తీసుకోవడం మంచిది కాదు.. ఇవి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. అంతేకాకుండా లివర్ ఆరోగ్యానికి హాని చేస్తాయి.

ఆహారం తిన్నా.. తినకున్నా.. మద్యపానం ఆరోగ్యానికి హానికరం.. దీనిని అందరూ దృష్టిలో ఉంచుకోవడం మంచిది..

# ఏ సమయంలో విటమిన్ డి అధికంగా ఉంటుందంటే..



**శరీరంలో విటమిన్-డి లోపం వల్ల ఎముకలు బలహీనపడటం, రోగనిరోధక శక్తి బలహీనపడటం, నిరాశ మొదలైన అనేక సమస్యలు వస్తాయి. అందువల్ల విటమిన్-డి లోపాన్ని నివారించడం చాలా ముఖ్యం.అయితే నేటి బిజీ జీవితంతో పాటు కొన్ని రకాల అలవాట్లు కారణంగా చాలా మందిలో విటమిన్-డి లోపం ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. అయితే ఈ విటమిన్ సహజంగా లభిస్తుంది. సూర్య రశ్మి నుంచి శరీరానికి అందుతుంది. అయితే రోజులో ఏ సమయంలో (బెస్ట్ టైమ్ టు బూస్ట్ విటమిన్-డి) సూర్యరశ్మి తీసుకోవడం చాలా ప్రయోజనకరం అని ఆలోచిస్తున్నారా.. విటమిన్-డిని పెంచుకునేందుకు రోజులో మూడు గంటలు ఉత్తమ సమయం.**




**విటమిన్ డి పెంచే ఉత్తమ సమయం**

సూర్య కిరణాల నుంచి శరీరానికి విటమిన్ డి లభిస్తుంది. కనుక ఈ విటమిన్ పొందడానికి సరైన సమయం తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య సమయం విటమిన్ డి ని గ్రహించడానికి ఉత్తమ సమయంగా పరిగణించబడుతుంది. ఈ సమయంలో, %ఖుఎదీ% కిరణాలు అత్యధికంగా ఉంటాయి. ఇవి చర్మానికి తాకినప్పుడు విటమిన్ డి ఉత్పత్తి అవుతుంది.

**ఎండలో ఎంతసేపు కూర్చోవాలి?**

తెల్లటి చర్మం ఉన్నవారు 15-20 నిమిషాలు పాటు ఎండలో కూర్చోవాలి. ఎందుకంటే వీరి చర్మం విటమిన్ డిని త్వరగా ఉత్పత్తి చేస్తుంది. అయితే నల్లటి చర్మం ఉన్నవారిలో విటమిన్ డిని ఉత్పత్తి అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. ఎందుకంటే వీరి శరీరంలో అధిక మెలనిన్ కారణంగా విటమిన్ డి సులభంగా ఉత్పత్తి కాదు. అందువల్ల వీరు దాదాపు 30-40 నిమిషాలు ఎండలో కూర్చోవాలి.

**సూర్యరశ్మిలో కూర్చునే సమయంలో ఈ విషయాలను గుర్తుంచుకోండి**

ప్రత్యక్ష సూర్యకాంతిలో కూర్చోండి: గాజు తలుపులున్న కిటికీ వెనుక కూర్చోవడం వల్ల విటమిన్ డి లభించదు.
శరీరంలో కనీసం 40% (చేతులు, కాళ్ళు, వీపు) ప్రత్యక్ష సూర్యకాంతి తగిలేలా కుర్చుకోవాలి. సన్‌స్క్రీన్ అప్లై చేసిన తర్వాత ఎండలో కూర్చోవద్దు, ఎందుకంటే అది విటమిన్ డి శోషణను తగ్గిస్తుంది.
ఎండలో ఎక్కువసేపు ఉండవద్దు. వడదెబ్బ లేదా డీహైడ్రేషన్ సంభవించవచ్చు.
విటమిన్ డి లోపం లక్షణాలు ఏమిటంటే శారీరకంగా అలసటగా, బలహీనంగా అనిపిస్తుంది.ఎముకలు, కీళ్ల నొప్పి సమస్యలతో ఇబ్బంది పడతారు. తరచుగా అనారోగ్యానికి గురి అవుతారు. జుట్టు రాలిపోతుంది. నిరాశగా ఉంటారు. మానసిక స్థితిలో మార్పులు శరీరానికి గాయాలు అయితే అవి మానడంలో జాప్యం జరుగుతుంది.ఎవరైనా ఈ లక్షణాలను గమనించినట్లయితే.. వెంటనే విటమిన్ డి స్థాయి గురించి పరీక్షించుకోడానికి వైద్యుడిని సంప్రదించాలి. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొంత సమయం ఎండలో కూర్చోవడం విటమిన్ డి లోపాన్ని అధిగమించడంలో చాలా సహాయపడుతుంది. దీనితో పాటు, గుడ్లు, చేపలు, పాలు, పుట్టగొడుగులు వంటి విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాలను తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# త్వరలో తగ్గనున్న స్మార్ట్‌ఫోన్, టీవీల ధరలు..!

నినాదం మార్కెట్

**సామాన్యులకు ఊరట..**

బడ్జెట్ 2026లో దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఊరట కలిగించే ప్రకటన చేసింది. టీవీలు, స్మార్ట్‌ఫోన్ల తయారీకి ఉపయోగించే విడి భాగాలు, ఇతర పరికరాలపై కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రకటించారు.

దీంతో దేశంలో టీవీలు, స్మార్ట్‌ఫోన్ల ధరలు త్వరలో తగ్గే అవకాశాలున్నాయిన మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇండియాలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇంట్లో టీవీలు వాడుతూ ఉంటారు. ఇప్పటివరకు టీవీల ధరలు అధికంగా ఉన్నాయి. అలాగే మొబైల్స్ కూడా ప్రతిఒక్కరూ వాడుతున్నారు. వీటి ధరలు తగ్గనుండటం సామాన్యులకు శుభవార్తగానే చెప్పవచ్చు. భారత్ ఎక్కువగా విదేశాల నుంచి టీవీలు, స్మార్ట్‌ఫోన్ల తయారీకి ఉపయోగించే విడి భాగాలను దిగుమతి చేసుకుంటూ ఉంటుంది. వీటిపై కస్టమ్స్ డ్యూటీని ఇప్పుడు తగ్గించడంతో వాటి ధరలు త్వరలో తగ్గే ఛాన్స్ ఉంది.

**తగ్గనున్న వంటగది ఎలక్ట్రానిక్ వస్తువులు**




ఇక వంట గదిలో ఉపయోగించే పలు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా తగ్గనున్నాయి. మైక్రోవేవ్ ఓవెన్లపై కస్టమ్ డ్యూటిని ప్రభుత్వం తగ్గించింది. దీంతో వీటి ధరలు త్వరలో తగ్గున్నాయని తెలుస్తోంది. ఇక చెప్పులు, లెదర్ వస్తువులపై కూడా కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తున్నట్లు బడ్జెట్‌లో నిర్మలమ్మ ప్రకటించారు. దీంతో వాటి ధరలు కూడా త్వరలో పడిపోనున్నాయి. అలాగే వీడియో గేమ్స్ తయారీకి ఉపయోగించే విడి భాగాలపై కూడా పన్ను రాయితీలను కేంద్రం ప్రకటించింది. దీంతో వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. అయితే బడ్జెట్‌లో ప్రకటించగానే వెంటనే ధరలు తగ్గవు. బడ్జెట్ ఏప్రిల్ నుంచి అమల్లోకి వస్తోంది. దీంతో ఆ తర్వాత మెల్లమెల్లగా ధరలు తగ్గుతాయి. ఇక ఈవీ బ్యాటరీల ధరలు కూడా తగ్గనున్నాయి. అటు 17 రకాల క్యాన్సర్ మందులపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో క్యాన్సర్ రోగులకు ఊరట కలగనుంది.

**వీటి ధరలు పెంపు**

ఇక బడ్జెట్‌లో కొన్ని ధరలు తగ్గనుండగా.. మరికొన్ని ధరలు పెరగనున్నాయి. బొగ్గు, కాఫీ, వెండింగ్ మిషన్ల ధరలు భారీగా పెరగనున్నాయి. సిగరేట్లు, విదేశీ మద్యం ధరలు పెరగనున్నాయి. ఇక పాన్ మసాల్ల ధరలు కూడా భారీగానే పెరగనున్నాయి. ఇక బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలతో గడియారాలు, ఖరిజాల ధరలు కూడా పెరగనున్నాయి. దీంతో బడ్జెట్ వల్ల కొన్ని వస్తువుల ధరలు పెరగనుండగా.. మరికొన్ని వస్తువుల ధరలు తగ్గనున్నాయి. బడ్జెట్ వల్ల కొన్ని రంగాలు లాభపడనుండగా.. ధరల పెరుగుదలతో మరికొన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

## ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు..
### దూసుకెళ్లిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. బడ్జెట్‌లో పన్నుపోటుతో నిన్నటి స్పెషల్‌లో భారీ నష్టాలు మూటగట్టుకున్న సూచీలు.. బడ్జెట్‌లోని ఇతర అంశాలపై మదుపర్లు దృష్టి సారించడంతో నేడు దూసుకెళ్లాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమై ఓ మోస్తరు శ్రేణి లాభాల్లో కదలాడిన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. దీంతో మదుపర్ల సంపద ఒక్కరోజులోనే దాదాపు రూ.5 లక్షల కోట్లు పెరిగి రూ.455 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ మళ్లీ 25వేల మార్కును అందుకుంది.

సెన్సెక్స్ ఉదయం 80,555.68 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,722.94) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,732.25 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 943.52 పాయింట్ల లాభంతో 81,666.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 252.95 పాయింట్ల లాభంతో 25,088.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.50గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ట్రెంట్, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4,680 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# మరింత పడిన బంగారం, వెండి ధరలు

**బంగారం, వెండి కొనాలనుకునే వారికి గుడ్‌న్యూస్. వీటి ధరలు మరింత దిగొచ్చాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణతో శుక్రవారం భారీగా పతనమైన ఈ లోహాల ధరలు.. సోమవారం మరింత దిగువకు చేరాయి. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో బంగారం ఔన్సు మరో 6 శాతం క్షీణించి 4,538 డాలర్లకు చేరగా.. వెండి ఔన్సు 74 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు తగ్గుముఖం పట్టాయి.**



హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర రూ.1.48 లక్షల వద్ద కొనసాగుతుండగా.. వెండి రూ.2.48 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇటీవల బంగారం రూ.1.80 లక్షలకు, వెండి దాదాపు రూ.4 లక్షలకు చేరిన సంగతి తెలిసిందే. గరిష్ఠ ధరలతో పోలిస్తే చాలావరకు వీటి ధరలు దిగి వచ్చాయి. బంగారం, వెండి కొనుగోలు ప్రణాళిక ఉన్నవారికి ఇటీవల ధరలు షాకివ్వగా.. తాజాగా వీటి ధరలు తగ్గుముఖం పట్టడం అలాంటివారికి ఊరట కలిగించే అంశం.

కమొడిటీల ట్రేడింగ్ జరిగే మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1,39,446 వద్ద కొనసాగుతోంది. దాదాపు 6 శాతం మేర పతనమైంది. కిలో వెండి మార్చి కాంట్రాక్టు ధర ఏకంగా 14.55 శాతం క్షీణించి రూ.2.27 లక్షల వద్ద కొనసాగుతోంది.

కారణాలు ఇవే..
అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా జెరోమ్ పావెల్ స్థానంలో కెవిన్ వార్ష్ పేరును ట్రంప్ ప్రతిపాదించడంపై మదుపర్లు ప్రతికూలంగా స్పందించడంతో వీటి ధరల్లో కరెక్షన్ జరిగింది. ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలోపేతం కావడంతో వీటి ధరలు దిగి వస్తున్నాయి. రాకెట్ వేగంతో దూసుకెళ్లిన ఈ రెండు లోహాల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇంకో కారణం. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఎప్పుడూ లేనివిధంగా బంగారం ఔన్సు 5,600 డాలర్లు, వెండి 122 డాలర్లకు చేరిన సంగతి తెలిసిందే. మరోవైపు ఇరాన్‌తో డీల్ ఉంటుందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలు ఇవ్వడంతో భౌగోళిక అనిశ్చితులు తగ్గుముఖం పట్టొచ్చన్న అంచనాలు తోడయ్యాయి. దీనివల్ల కూడా ఈ రెండు లోహాల ధరలు దిగి వస్తున్నాయని అనలిస్టులు పేర్కొంటున్నారు.

# ఆరోగ్యానికి అమృతం.. సపోటా
## ఈ ఫలం తినకపోతే చాలా నష్టపోతారు!


**మనం సపోటాను సాధారణ పండుగానే తీసుకుంటాం. కానీ, సపోటా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. పోషకాలతో నిండిన ఈ పండు మనకు చాలా సులభంగా దొరుకుతుంది. దుకాణాల్లోనే కాదు, చాలా ఇళ్లలో కూడా ఇది సాధారణంగా కనిపిస్తుంది. అయినప్పటికీ, సపోటా యొక్క నిజమైన ఆరోగ్య ప్రయోజనాలు చాలామందికి ఇంకా తెలియవు.**
**సపోటాను పచ్చిగా తినవచ్చు లేదా రసంగా తీసుకోవచ్చు. ప్రతిరోజూ ఆహారంలో సరైన మోతాదులో సపోటాను చేర్చుకుంటే, అనేక ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చు అని నిపుణులు చెబుతున్నారు.**

**ప్రతిరోజూ సపోటా తింటే కలిగే లాభాలు**

మన రోజువారీ ఆహారంలో సపోటాను చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.
వారానికి కనీసం మూడు సార్లు సపోటా తినడం వల్ల మలబద్ధకం సమస్యలు తగ్గుతాయి. జీర్ణ సంబంధిత ఇబ్బందులు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.



**గుండె ఆరోగ్యానికి మేలు**



సపోటాలో పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కంటి చూపు, చర్మ సంరక్షణకు ఉపయోగకరం**

కంటి సమస్యలు ఉన్నవారికి సపోటా మంచి ఆహారంగా పరిగణించబడుతుంది. ఇందులో ఉండే విటమిన్-ూ కంటి చూపును మెరుగుపరుస్తుంది. అదేవిధంగా, విటమిన్ జు చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మం మెరిసేలా ఉండేందుకు సపోటా తోడ్పడుతుంది.



**రోగనిరోధక శక్తి పెరుగుదల**

సపోటాలో విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తరచూ అలసట, నీరసం అనుభవించే వారికి ఇది మంచి శక్తినిచ్చే పండు. రోజూ సపోటా తినడం వల్ల శరీరం ఉత్సాహంగా ఉంటుంది.

**రోజుకు ఎన్ని సపోటా తినాలి?**

నిపుణుల సూచనల ప్రకారం, రోజుకు 1 నుంచి 2 మధ్యతరహా సపోటాలు తినవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు కూడా పరిమిత మోతాదులో, వైద్యుల సలహాతో సపోటాను తీసుకోవచ్చు. మొత్తానికి, తక్కువ ఖర్చుతో సులభంగా లభించే సపోటా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కాబట్టి, మీ రోజువారీ ఆహారంలో ఈ పోషక విలువల పండును తప్పక చేర్చుకోండి.



## తాగునీటి సమస్యలు పరిష్కరించాలని వినతి



**కాప్రా, ఫిబ్రవరి 2 (నినాదం) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేఎల్ రెడ్డి నగర్, హెచ్ సి ఎల్ కాలనీ, భవాని నగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ ఈస్ట్ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యపై కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఉప్పల్ కార్యాలయంలో జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. తక్కువ నీటి ఒత్తిడి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులు, అలాగే సమీప రసాయన పరిశ్రమల కారణంగా గ్రౌండ్ బోర్ నీటి కాలుష్యంపై ప్రజల ఆందోళనను నెమలి అనిల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, మౌలిక వసతులే తమ ప్రథమ ప్రాధాన్యమని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం వచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తాంఢ్ర శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మక్తాల బాల్రాజ్ గౌడ్, జాయింట్ సెక్రటరీ వుండం శ్రీనివాస్, దాసరి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన



**అల్వాల్, ఫిబ్రవరి 2 (నినాదం):** అల్వాల్ డివిజన్ యాదమ్మ నగర్ కాలనీ లో డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదమ్మ నగర్ కాలనీ లో 26 లక్షల వ్యయంతో డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఈ వర్క్ ఎన్నో రోజులుగాపెండింగ్ లో ఉందని ఎట్టకేలకు పనులు ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తి అవగానే సీసీ రోడ్డు పనులను కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి రమేష్ గౌడ్, సూపర్ వైజర్ అనిల్, కాలనీ ప్రెసిడెంట్ విఠల్ రెడ్డి,యోగానంద్, సుధాకర్,సంపత్ కుమార్ , రాధా కృష్ణ,రామ్ మోహన్, భరత్ కుమార్,గీతా రెడ్డి స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ, మల్లన్నస్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని బౌరంపేట్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, మల్లన్న స్వామి కళ్యాణం జాతర సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్థానిక మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి స్వామివారు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మా రెడ్డి, వెంకటేష్ యాదవ్, యాదవ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మల్లేష్ ముదిరాజ్, బల్వంత్ రెడ్డి, జంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ పీసరి కృష్ణారెడ్డ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి మరియ కూన రఘు, ప్రభాకర్ రెడ్డి, జైరాం, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అక్రమ బోర్‌వెల్ పనులు

### అధికారులు పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసుల ఆరోపణలు

### అక్రమ బోర్‌వెల్ ఫిర్యాదులపై అధికారుల నిర్లక్ష్యం





**అల్వాల్, ఫిబ్రవరి 2 (నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలో బిల్డర్లు అక్రమ బోర్ వెల్ పనులకు శ్రీకారం చుడుతున్నారు. అయితే చాలావరకు బోర్ వెల్ పనులు చేపట్టేవారు అనుమతుల విషయంలో సంబంధిత అధికారుల సూచనలను పక్కకు పెట్టి అక్రమంగా బోర్ వెల్ పనులు చేపడుతున్నారు. వెంకటాపురం. మచ్చ బొల్లారం. డివిజన్ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా అక్రమ బోర్‌వెల్ పనులు యత్తేచగా చేపడుతున్నారు. ఇదిలా ఉండగా అధికారులు లేని శనివారం. ఆదివారం. సెలవు రోజులను చూసుకొని అక్రమ బోర్ వెల్ పనులు చేపడుతున్నారు. ఇదే నేపథ్యంలో మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని శక్తి గణేష్ నగర్. వారాహి హిల్స్ పరిధిలో అ ప్రాంతంలో శనివారం సాయంత్రం నుండి ఆదివారం వరకు అధికారులు అందుబాటులో లేని సమయం చూసుకొని అక్రమ బోర్ వెల్ పనులు చేపట్టారు. ఈ క్రమంలో బోర్ వెల్ పనులపై పలువురు స్థానికులు స్పందిస్తూ బోర్ వెల్ పనులు నియమ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు తీసుకోకుండా బోర్ వెల్ లారీలను ఉపయోగిస్తూ బోర్ వెల్ తవ్వాల్సిన దానికంటే ఎక్కువగా లోతుగా తవ్వుతూ పరిసరాలు ప్రాంతానికి నీటి సమస్యను తలెత్తలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా కొన్ని సందర్భాలలో ఇలాంటి అక్రమ బోర్‌వెల్ పనులపై స్థానిక రెవెన్యూ అధికారులు సమాచారం ఉన్నప్పటికీ పలువుల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.


## బస్తీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత కృషి

### రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2 (నినాదం):** బస్తీ సమస్యల పరిష్కారమే ధ్యేయం గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరింత కృషి చేస్తుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్ లోని ఉద్దం గడ్డ, పల్లె చెరువు బస్తీలలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. స్థానిక ప్రజలు అండర్ డ్రైనేజ్, తాగునీటి , వీధి దీపాలు వంటి నెలకొన్న సమస్యల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ప్రజల సమస్యల పరిష్కరించడమే మొదటి ప్రాధాన్యత నిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి బస్తీలోనూ మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు అధికారులు వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరయ్య స్వామి కల్యాణ మహోత్సవంలో ప్రత్యేకపూజలు



**దుబ్బాక, ఫిబ్రవరి 2 (నినాదం):** దుబ్బాక నియోజకవర్గం.పోతారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్వగ్రామం పోతారం లోని కాశీ విశ్వేశ్వరయ్య స్వామి వారి మొదటి వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవానికి దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే అలాగే చైర్మన్ పూర్వకృమంతో ఆలయం సన్నిధిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఆ శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని,రైతుల పారి పంటలు బాగా పండాలని కోరుకున్నారు.ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానం చేసి స్వామివారి ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు. పోతారం గ్రామం రెడ్డి సంఘం సభ్యులు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

### జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



**హైదరాబాద్, ఫిబ్రవరి 02 (నినాదం) :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ , అదనపు కమిషనర్ లు , విభాగాల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ ప్రజల విన్నపాలు,ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.శకార్యక్రమంలో అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్, వేణు గోపాల్, సత్యనారాయణ, మంగతాయారు, చీఫ్ ఇంజనీర్ (నిర్వహణ) సహదేవ్ రత్నాకర్,అదనపు సీసీపీ జోన్లు రంజిత్ కుమార్, వెంకన్న, బి ప్రదీప్ కుమార్, జాయింట్ కమిషనర్ రెవెన్యూ మరియు జేసీ (పరిపాలన) జయంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇల్లు

## నూతన గృహ నిర్మాణాలకు భూమిపూజ



**దుబ్బాక, ఫిబ్రవరి 2 (నినాదం):** భూంపల్లి గ్రామంలో పలువురు పంజ నవనీత.నీల అమృత.తెల్లకుల స్వప్న. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి చైర్మన్ వెంకటయ్య ఆహ్వానించగా వారు హాజరు అయ్యారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య అక్బరు పేట-భూంపల్లి మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మండల కుమార్,భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి,ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం,వార్డ్ సభ్యులు రంజిత్,లక్ష్మీ నర్సవ్వ,నాయకులు బోయ శ్రీనివాస్,పాపని రామగౌడ్,బొమ్మరి లింగం,మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్,అబ్బుల బాల గౌడ్,నీల రమేష్,ఉడిది సన్నిత్,అతికం సతీష్,రాకేష్,నరేష్,తాళ్ళ రాజు ఇతరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకులు మృతి



**వికారాబాద్, ఫిబ్రవరి 2 (నినాదం):** తెల్లవారిన కొన్ని గంటలకే తండ్రి కొడుకుల జీవితం తెల్లారిపోయిన ఘటన జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపింది. వికారాబాద్ సీ ఐ రఘుకుమార్ కథనం ప్రకారం. జిల్లా పరిధిలోని దారూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన లాలయ్య భార్య పిల్లలతో జిల్లాలో పరిగిలో నివాసం ఉంటున్నారు. అయితే లాలయ్య తల్లీ స్వాగ్రామం కొండాపూర్ లో నివాసం ఉంటున్నానారు. దీంతో ప్రతి వారం తల్లీ యోగక్షేమాలు తెలుసుకునేందుకు లాలయ్య భార్య పిల్లలతో ప్రతి వారం వచ్చి వెళుతుంటారు. ఈ వారం కూడా వచ్చారు. సోమవారం తిరిగి వికారాబాద్ మీదుగా పరిగి వెళుతున్నారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ మున్సిపాలిటీలో సమీపంలో ఆటవి ప్రాంతంలో జేసిబి వాహనాన్ని తరలిస్తున్న ట్రక్ రెండు బైకులను బలంగా ఢీ కొనటంతో బైక్ పై ఉన్న రిత్విక్ (7) తండ్రి లాలయ్య లకు తీవ్ర గాయాలై రిత్విక్ ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తీవ్ర గాయలైయ్యాలైన లాలయ్య, మేఘన, రిషికలను ఘటన స్థలానికి చేరుకున్న సీఐ రఘుకుమార్ సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ లాలయ్య కూడా మృతి చెందాడు. అత్యవసర పరిస్థితుల్లో తగిన జాగ్రతలు పాటిస్తూ ప్రయాణం చేయాలని సూచించారు. బైకలు ట్రక్ ఢీ కొనడానికి పొగమంచు కూడా కారణమై ఉండవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్రక్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నామని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష కూడా చేశామని చెప్పారు. అయితే ఈ రోడ్డు మార్గం అధికంగా మలుపులతో నిండి ఉన్నదని తరుచు ఈలాంటి ప్రమాదాలు జరుగుతున్నా సంబంబంధిత అధికారులు ఏలాంటి హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయడం లేదని ఘటన స్థలంలో గుమిగుడిన వారు అన్నారు. ఇప్పటికైనా భారీ వాహనాలు రాకపోకలు సాగించే ఈ రోడ్డును విస్తరించాలని వారు కోరారు.

# కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటా..

### నిరుపేదల మధ్యతరగతి కార్మికుల కష్టార్జితంతో కార్పొరేట్ కంపెనీలు చెలగాటమాడటం సరికాదు

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 2 (నినాదం):** నిరుపేదలు, మధ్యతరగతి కార్మికుల కష్టార్జితంతో కార్పొరేట్ కంపెనీలు చెలగాటమాడటం సరికాదనని అలియాబాద్ మున్సిపాలిటీ, బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అలియా బాద్ మున్సిపాలిటీ పరిధిలోని హెచ్ బి ఎల్ కంపెనీలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సుమారు 4,000 మంది కార్మికులు, ప్రభుత్వం జారీ చేసిన జీఓ మేరకు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం కంపెనీ ఎదుట ధర్నా చేశారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్మికుల వద్దకు చేరుకొని వారికి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రోజుకు రూ.450 నుంచి రూ.550 వరకు మాత్రమే వేతనం ఇస్తున్నారని, పెరిగిన జీవన వ్యయాలను దృష్టిలో పెట్టుకుని కనీసం రూ.650 వరకు చెల్లించాల్సిన అవసరం ఉందని కార్మికులు పేర్కొన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను విరమించి వెంటనే జీతభత్యాలు సవరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేస్తూ, హెచ్‌బీఎల్ యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, అలియాబాద్ మున్సిపాలిటీ వివిధ వార్డు ల అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయదుర్గ ఆశీస్సులు అందరిపై ఉండాలి

### బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నినాదం):** కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ - 1లో సీసీ రోడ్డు, సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో భాగంగా విచ్చేసిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు విజయదుర్గ ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలకారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయ దుర్గ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, వాటర్ వర్క్స్ ఏఈ రవి, ఎస్సై ఏ.వినోద్ కుమార్, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు సభ్యులు ముత్యాలు, శివనాగిరెడ్డి జయసింహారెడ్డి, కాసింపిరా, సభ్యులు సత్యం, వేణు, కృష్ణారావు, మోహన్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సందీప్ రెడ్డి, వినోద్ సింగ్, సుబ్బారావు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, చంద్రమౌళి, బొంబాయి శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, నరసింహారెడ్డి చంద్ర, భాస్కర్ చారి, రాజు, వినోద్, సుధాకర్, శివ మరియు కాలనీ మెంబెర్స్ విజయ, సాంబశివరావు, వినోద్ కుమార్, సుధాకర్, గురుబ్రహ్మం, శంకరయ్య, సంజీవరెడ్డి, రామారావు, మూర్తి,వెంకట్ రావు, సూర్యనారాయణ,రమణయ్య, శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీనాథ్, కళ్ళెం శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, దుర్గా రావు, కెపి.వినయ్, రమణా రెడ్డి, ఎండి.నజీర్, అజయ్, మహేష్, ఖలీల్, మధుకర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, జయం చారి, రమేష్, అజయ్, ఆంజనేయులు, బొంబాయి శ్రీను, శివా, శ్రీధర్ రెడ్డి, కిరణ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, ఎషబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోండి



**వికారాబాద్, ఫిబ్రవరి 2 (నినాదం):** జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల లో ఓటరు గా నమోదై ఉండి ఎన్నికల విధి కొరకు డ్రాఫ్ట్ చేయబడిన ఉద్యోగి మూడవ తేదీ లోపల పోస్టల్ బ్యాలట్ కొరకు క్రింద చూపబడిన పత్రాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఫారం 12 లో పోస్టల్ బ్యాలట్ దరఖాస్తు ఫారం. ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ,ఇ పి ఐ సి కార్డు కాపీ,ప్రభుత్వ ఉద్యోగి ఐ డి కార్డు కాపీ, పై నిర్దేశించిన పత్రాలను సంబంధిత మున్సిపల్ కార్యాయంలో పోస్టల్ బ్యాలట్ కొరకు నియమింపబడిన అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఫిబ్రవరి 6,7, 8 తేదీలలో బ్యాలట్ ద్వారా ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

### మాజీమంత్రి మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### బీ ఫామ్ అందుకున్న 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తలారి యాదయ్య



**చేవెళ్ల, ఫిబ్రవరి 02 (నినాదం):** మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు.. సోమవారం మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అట్లాస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు..మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతులమీదుగా బీ..ఫామ్ అందుకున్న 14 వ (చేవెళ్ల) వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలారి యాదయ్యకు అందజేశారు. అనంతరం 14వ వార్డు కౌన్సిల్ అభ్యర్థి తలారి యాదయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో టిఆర్ఎస్ పార్టీ నుంచి 14 వార్డు అభ్యర్థిగా బీఫామ్ అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.. సేవచేసే అవకాశాన్ని సద్వినోదం చేసుకుంటారని, ప్రజలకు సేవకుడిలాగా, వాడు సమస్యలను పరిష్కరిస్తానని, ఆశీర్వదించి, ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజలకు మాయ మాటలు తప్ప అభివృద్ధి లేదని, కాంగ్రెస్ మరదత పాలనతో ప్రజలు అన్నారు. గత ప్రభుత్వ హాయంలో కేసీఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే బిఆర్ఎస్ ను గెలిపిస్తాయని, ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్మనీయుడుగా ఉన్నాడని, ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బీహార్ అభ్యర్థులను ఓటు వేసి భారీ మెజారిటీ పిలిపించాలని అన్నారు.

## వ్యాయామశాలలో కొనసాగుతున్న పనిని నిలిపివేయాలి

- జోనల్ కమిషనర్‌ను కలిసిన ఓల్డ్ మల్కాజిగిరి బస్తీవాసులు



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 2 (నినాదం):** మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ మల్కాజిగిరిలోని హనుమాన్ వ్యామశాలలో కొనసాగుతున్న పనిని నిలిపివేయాలని కోరుతూ సోమవారం మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను మల్కాజిగిరి బస్తీ వాసులు మరో సారి కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జరుగుతున్న పార్కు పనులను వెంటనే నిలిపివేయాలని నిర్వాసితులు కోరారు. శాశ్వత నిర్మాణం అంటే కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ఖాళీ స్థలం గానే ఉంటే స్థానిక ప్రజలకు వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుందని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. కమిషనర్ స్పందిస్తూ అలాగే పనులు నిలిపివేస్తామని జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి రామకృష్ణ, సంకూరి సైదులు, తోట శంకర్, కొమరవెల్లి బాబు రావు, జి శ్రీనివాస్, సతీష్, బాబయ్య, రాజశేఖర్, ఎం ఆంజనేయులు గౌడ్, నల్లవెల్లే లక్ష్మణ్, చక్రవర్తి, ఎం శంకర్ గౌడ్, బి అశోక్, గోకర్ ప్రేమ్, ధర్మ తేజ గౌడ్, ఇ దశరథ్, మోహన్, అజయ్ గౌడ్, ఎం జెమిని, ఎం శీను, భూదేవి, సుశీల, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రెసా క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 2 (నినాదం):** తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా)కు సంబంధించిన కాలెండర్, డైరీని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత తో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ స్టేట్ జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్, డిస్టిక్ ప్రెసిడెంట్ జనార్ధన్ రావు, తాసిల్దార్లు రాములు వేణుగోపాల్ కలెక్టరేట్ సూపరింటెండెంట్లు రాజిరెడ్డి, రాజేశ్వర్ నాగమణి, నాయబ్ తాసిల్దార్లు రామకృష్ణ జంగయ్య వాణి సత్యనారాయణ రాజు నారాయణరెడ్డి నరసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు మాధవి ఝాన్సీ వెన్నెల శ్రీనివాస్ మహేష్ కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈసారి రాజిరెడ్డికే మా ఓటు..

ఏ పదవిలేకుండానే అంతచేసిండు..
ఆదరించి గెలిపిస్తే అన్నీ చేస్తడు
మక్కాన్ సింగ్ మెచ్చినోడు,
అన్నివేళలా మనోడు
తెగేసి చెబుతున్న 23వ డివిజన్ జనం..
ప్రచారంలో బెంద్రం ప్రభంజనం







కొంతకాలం క్రితం డ్రెయినేజీ పనులు పరిశీలిస్తున్న ( ఫైల్ )

**గోదావరిఖని,ఫిబ్రవరి 02(నినాదం):** పలుమార్లు వేసిన తమ ఓటు వృధాగా పోయిందని, ఏదేమైనా, ఎవరెన్ని ప్రలోభాలు చూపినా ఈసారి మాత్రం తమ ఓటు రాజిరెడ్డికేనని ఆ డివిజను ప్రజలు గంటా పథంగా చెబుతున్నారు. కొద్దిరోజుల్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా రామగుండం కార్పోరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రచారం జోరందుకుంది. ఇందులో భాగంగా 23 వ డివిజను ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి బెంద్రం రాజిరెడ్డికి బ్రంహ్మరథం పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చేస్తున్న ఇంటింటి ప్రచారం, విజయోత్సవ ర్యాలిని తలపిస్తోంది. ఈ సందర్భంగా రాజిరెడ్డికి లభిస్తున్న ఆదరణ ప్రత్యర్థుల గుండెల్లో గుబులు రేకెత్తిస్తోంది.కేవలం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో ఉన్న అనుబంధం మినహా ఏ పదవీ లేకుండానే డివిజన్లో ఇన్ని సమస్యలు పరిష్కరించిన రాజిరెడ్డి, కార్పోరేటర్ గా గెలిస్తే మిగతా అన్నిసమస్యలూ పరిష్కరిస్తాడనే ధీమా వ్యక్తం చేస్తున్నారు.వెరసీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశీర్వాదం సైతం తోడై అభివృద్ధితో పాటు సంక్షేమమూ అందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాజన్న ఆశీర్వాదం, ప్రజల ఆదరణతోనే ముందుకు...

**- 23వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బెంద్రం రాజిరెడ్డి**

మా ప్రియతమనేత, మార్గదర్శకుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశీర్వాదం, నా ప్రజల ఆదణతోనే డివిజన్లో దశాబ్దాలుగా పాతుకుపోయిన అనేక సమస్యలు పరిష్కరించుకోగలిగాము. ఈసారి కూడా కార్పోరేటర్గా బరిలో ఉన్నాను, నా ప్రజలు ఆదరించి అవకాశమిస్తే గత ఒరవడే కొనసాగించి 23వ డివిజను సంపూర్ణ సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

# ఎన్నికల కోడ్‌కు బహిరంగ సవాల్... రేషన్ మాఫియా రాజ్యం.!

ఎన్నికల కోడ్ కాగితాలకేనా?
మాఫియాకు స్వేచ్ఛేనా..?





**మెట్‌పల్లి, ఫిబ్రవరి 2 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ రేషన్ రవాణా యంత్రాంగబద్ధంగా కొనసాగుతోంది. పేదలకు చేరాల్సిన రేషన్ సరుకులు బహిరంగంగానే దందాగా మారుతున్నా అమలు యంత్రాంగం మౌనంగా ఉండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. స్థానికుల విశ్వసనీయ సమాచారం ప్రకారం రేషన్ షాపుల వద్ద దళారులు ముందుగానే కాపుకాసి రేషన్ సరుకులు కొనుగోలు చేసి, ద్విచక్ర వాహనాలపై పలు వార్డుల్లో తరలిస్తున్నారు. అక్కడ డంపులుగా ఏర్పాటు చేసిన అనంతరం బొలెరో, ఐచర్ వాన్ల ద్వారా రాత్రిపూట వారి వాహనాల్లో జగిత్యాల, ఆర్మూర్, బోధన్ ప్రాంతాల్లోని రైస్ మిల్లులకు నేరుగా తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో సంక్షేమ పథకాల సరుకులపై కఠిన నిఘా ఉండాల్సి ఉండగా, ఇంత పద్ధతిగా అక్రమ రవాణా సాగుతుండటం వెనుక రాజకీయ అండదండలే ఉన్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. సమాచారం ఉన్నా చర్యలు తీసుకోకపోవడం సాధారణ నిర్లక్ష్యమా? లేక పైస్థాయి "మౌన ఆమోదం" ఫలితమా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**ఎన్నికల వేదికలపై సంక్షేమం పేర్లు**

పేదల కోసం కేటాయించిన రేషన్‌బియ్యం మిల్లులకు చేరుతుంటే, ఎన్నికల వేదికలపై మాత్రం సంక్షేమం పేరుతో హామీలు గుప్పించడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ కేవలం కాగితాలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో మాత్రం రేషన్ మాఫియానే రాజ్యమేలుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు రాజకీయ ఒత్తిళ్లను పక్కనపెట్టి స్పందించి అక్రమ రేషన్ రవాణాపై తక్షణమే దాడులు చేపట్టి డంపులను సీజ్ చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బీ ఫారాలు అందుకుంటున్న అభ్యర్థులు

### పార్టీలు మారుతున్న నిరాశవాధులు



**వికారాబాద్, ఫిబ్రవరి 2 (నినాదం):** జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నామినేషన్ల పర్వం ముగిసింది. నాలుగు మున్సిపాలిటీలో మొత్తం 787 నామినేషన్లు వేశారు. కొడంగల్‌లో 12 వార్డులకు గాను 43 మంది 52 నామినేషన్లు వేశారు. వీటిలో బీజేపీ ఐదు, సిపిఐ ఎం ఒకటి, కాంగ్రెస్ 25, ఏ ఐ ఎం ఐ ఎం నాలుగు, బి ఆర్ ఎస్ 19, స్వాతంత్ర అభ్యర్థులు 18, మొత్తం 72, పరిగి 18 వార్డులు 78 మంది అభ్యర్థులు, 115 నామినేషన్లు, బీజేపీ 31, సీ పి ఐ ఎం మూడు, కాంగ్రెస్ 46, బి ఆర్ ఎస్ 60, గుర్తింపు పొందిన ఆయా పార్టీలనుండి రెండు, స్వాతంత్ర అభ్యర్థులు 16 మొత్తం 158, తాండూర్ మొత్తం 36 వార్డులు, 85 మంది అభ్యర్థులు 165 నామినేషన్లు దాఖలు చేశారు. వాటిలో బి ఎస్ పి ఒకటి, బీజేపీ 49, కాంగ్రెస్ 88, ఏ ఐ ఎం ఐ ఎం 16, బి ఆర్ ఎస్ 60, గుర్తింపు పొందిన ఆయా పార్టీలు రెండు, స్వాతంత్ర అభ్యర్థులు 15, మొత్తం 273, వికారాబాద్ 34 వార్డులకు 180 మంది అభ్యర్థులు 189 నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ 45, సీపీఐ ఎం ఒకటి, కాంగ్రెస్ 130, ఏ ఐ ఎం ఐ ఎం 12, బి ఆర్ ఎస్ 82, గుర్తింపు పార్టీలు మూడు, స్వాతంత్ర అభ్యర్థులు 11 మొత్తం 284 నామినేషన్లను దాఖలు చేశారు. అయితే బి ఫారాలు సమర్పించిన వారికి ఆయా పార్టీల గుర్తులు లభించనున్నాయి. మిగతా వారికి నిబంధనల ప్రకారం అధికారులు ఆయా గుర్తులపై ఎన్నికల బరిలో కొనసాగనున్నారు. బిఫారాలు రానివారు ఇతర పార్టీలల్లో కలిసి పోతున్నారు. వారిని బుజ్జగించే పనిలో ఆయా పార్టీల అధిష్టానం నింగ్నమైయింది. అయినా పార్టీలు మారుతున్న వైనం కొనసాగుతోంది. నేడు అభ్యర్థుల తుది జాబితాను అధికారులు ప్రకటించానున్నారు.

## 7లోగా ఇరిగేషన్ వాటర్ బాడీస్ గణన పూర్తిచేయాలి

### కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి2 (నినాదం):** ఫిబ్రవరి 7లోగా అన్ని ఇరిగేషన్ వాటర్ బాడీస్ గణన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 7వ చిన్న నీటిపారుదల గణన, 2వ జలవనరుల గణనపై సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లాలో జరుగుతున్న 7వ చిన్న నీటిపారుదల గణన, 2వ జలవనరుల గణనతో పాటు సెవెంత్ మేజర్ ఇరిగేషన్ వాటర్ బాడీస్‌కు సంబంధించిన గణన పనులు ఎక్కడా పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు చెప్పారు.ప్రత్యేకంగా మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు, అలాగే మేజర్ ఇరిగేషన్ కింద ఉన్న నీటి వనరులు, బోర్లు, బావులకు సంబంధించిన వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు.గణన ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరగకుండా శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని, ప్రతి వాటర్ బాడీ వివరాలు పూర్తిగా నమోదు చేసి ఫిబ్రవరి 7, 2026లోగా గణనను తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ గణన ద్వారా జిల్లాలోని నీటి వనరుల వాస్తవ స్థితిగతులు వెలుగులోకి వస్తాయని, భవిష్యత్తులో సాగునీటి ప్రణాళికలు, నీటి సంరక్షణ చర్యలు చేపట్టేందుకు ఇది బలమైన ఆధారంగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు, గణన సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి. ఇరిగేషన్, వ్యవసాయ,రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు, తహసిల్దార్ ఏఈఓస్ జిపిఓస్ ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీరాజ్ సెక్రెటరీ టెక్నికల్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ఓటిటిలో ట్రెండ్ అవుతున్న శంబాలా



ఆది సాయికుమార్ నటించిన మిస్టిల్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. గతేడాది చివర్లో విడుదలైన ఈ సినిమా జనవరి 22న ఆహా వేదికగా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీలో రికార్డు సృష్టించింది. 10 రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి అత్యధికంగా వీక్షించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ప్రేక్షకులకు చిత్రబృందం కృతజ్ఞతలు తెలిపింది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్. కథేంటంటే..: 1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యమైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు, ఆత్మహత్యలకు పాల్పడతారు. దాంతో బండ భూతం ఆవహించిందంటూ ఊరి జనం భయంతో వణికిపోతుంటారు. మూఢ నమ్మకాలు రాజ్యమేలుతాయి. ఆ రహస్యాలను ఛేదించేందుకు ప్రభుత్వం విక్రమ్ (ఆది సాయి కుమార్) అనే యువ శాస్త్రవేత్తని ఆ గ్రామానికి పంపిస్తుంది. సైన్స్‌నే నమ్ముకుని విధులు నిర్వర్తించే విక్రమ్ ఆ ఊళ్లో జరుగుతున్న సంఘటనల వెనక రహస్యాల్ని ఛేదించాడా? ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కీ, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.

## మూవీగా వస్తోన్న మిర్జాపూర్ వెబ్ సీరిస్

యాక్షన్ క్రైం థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన ఫ్రాంచైజీ సిరీస్ మిర్జాపూర్. ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు సీజన్లు సందడి చేశాయి. పవర్ ఫుల్ క్యారెక్టర్లతో సాగే మూడు సీజన్లకు ప్రేక్షకుల వద్ద నుంచి అదిరిపోయే స్పందన వచ్చింది. కాగా ఈ యూనివర్స్‌ను మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు అందించేందుకు మేకర్స్ సరికొత్త ప్లాన్‌తో వస్తున్నారు. మిర్జాపూర్ ఇక ఫీచర్ ఫిల్మ్‌గా రానుంది. ఈ సినిమా కథను థియేటర్లలో అద్భుతమైన థియాట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా డిజైన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. మిర్జాపూర్ ది ఫిల్మ్ అధికారికంగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉందని తెలియజేశారు. క్రైం సాగాను బిగ్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్లు పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గుర్మీత్ సింగ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి పునీత్ కృష్ణ కథనందిస్తున్నారు. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రితేశ్ సిధ్వానీ, ఫర్హాన్ అక్తర్ నిర్మిస్తున్నారు. విడుదలకు సంబంధించిన వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. గుర్మీత్‌సింగ్, ఆనంద్ అయ్యర్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మిర్జాపూర్ వెబ్ సిరీస్‌లో పంకజ్ త్రిపాఠి, శ్వేతా త్రిపాఠి, అలీ ఫజల్, హర్షిత గౌర్, విజయవర్మ తదితరులు నటించారు.




## కొత్త తారలతో మ్యాడ్-3 చిత్రీకరణ



టాలీవుడ్‌లో యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌లుగా భారీ విజయాలను అందుకున్న 'మ్యాడ్', 'మ్యాడ్ 2' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్లుగా నిలిచిన విషయం తెలిసిందే. దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫన్, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో సాగిన ఈ సిరీస్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. నార్నె నవీన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ హీరోలుగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీకి కొనసాగింపుగా 'మ్యాడ్ 3' ను తెరపైకి తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన నిర్మాతలు, ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో పాటు కొత్త కాస్టింగ్‌ను కూడా పరిచయం చేయాలని భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. గత చిత్రాల్లో కనిపించిన హీరోల స్థానంలో ఈసారి కొత్త యువ నటులను తీసుకొస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త కాస్టింగ్‌లో భాగంగా 'లిటిల్ హార్ట్స్' ఫేమ్ జేయ్ కృష్ణ, 'కోర్ట్' ఫేమ్ హర్ష్ రోషన్ పేర్లు వినిపిస్తున్నాయి. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ ఫ్రెష్ ఫేస్‌లతో ఈ చిత్రాన్ని రూపొందించాలన్న ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సినిమాకు 'మ్యాడ్ జూనియర్స్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఫిల్మ్‌నగర్‌లో ప్రచారం జరుగుతోంది. టైటిల్ ద్వారా కూడా ఈ చిత్రం కొత్త తరం యువత కథగా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. త్వరలోనే ఫస్ట్ లుక్, టీజర్ వంటి అప్డేట్స్ విడుదల చేసే అవకాశముంది. హాస్యం, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ లైఫ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రూపొందనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## జైలర్-2లో షారూఖ్‌ఖాన్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ క్రేజీ సీక్వెల్ జైలర్ 2. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మరోవైపు తాజాగా బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడని అప్‌డేట్ కూడా వచ్చింది. కాగా దీనిపై అఫీషియల్ న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. జైలర్ 2 నెక్ట్స్ షెడ్యూల్ ముంబైలో జరుగనుంది. తాజా సమాచారం ప్రకారం వచ్చే వారం షురూ కానున్న ఈ షెడ్యూల్‌లో షారుక్ ఖాన్ జాయిన్ అవ్వబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో షారుక్‌ఖాన్‌పై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి నెల్సన్ దిలీప్ కుమార్ షారుక్ ఖాన్‌ను ఎలాంటి స్పెషల్ రోల్‌లో చూపించబోతున్నాడు.. తలైవా, షారుక్ ఖాన్ కాంబోలో సీన్లుంటాయా..? అన్నది తెలియాల్సి ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై ఇద్దరు స్టార్ యాక్టర్లను చూసేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే. సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్నదానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.



## ఎలిగెంట్ లుక్‌లో డెకాయిట్ బ్యూటీ..

హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన 'సీతారామం' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయిన యంగ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. తన ఫస్ట్ మూవీలో సీత క్యారెక్టర్‌లో కట్టు బొట్టుతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ. అలా ఒక్క సినిమాతో తెలుగు ప్రేక్షకులు ఈమెను సొంతింటి ఆడపడుచులా ఓన్ చేసుకున్నారు. దీంతో ఈ భామకు వరుస అవకాశాలు వచ్చాయి. అలా నాని సరసన హాయ్ నాన్న, విజయ్ దేవరకొండ సరసన ది ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం అడవి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో యాక్ట్ చేస్తోంది. ఇక ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓ పక్క సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ఈ చిన్నది మరో పక్క సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టీవ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంది. నిత్యం ట్రెండీ అవుట్ ఫిట్‌లో మెరుస్తూ ఫాలోవర్స్‌ను పెంచుకుంటుంది. ఈ క్రమంలో ఈ భామ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆరెంజ్ కలర్ ఎలిగెంట్ అవుట్ ఫిట్‌లో దర్శనమిచ్చింది. స్టన్నింగ్‌లో లుక్‌లో తన పెద్ద పెద్ద కళ్లతో చూస్తూ మెస్మరైజ్ చేసింది. థైస్ పార్ట్స్ కనిపించేలా బోల్డ్ షో చేస్తూ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787